# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

బుధవారం | 27 డిసెంబర్ 2023 | పేజీలు 9


### వ్యూహం సినిమా రిలీజ్ చేస్తే

# అడ్డుకుంటాం

**- జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఆత్మహత్యలకు పాల్పడ్డ నిరుద్యోగులు...**

**- ప్రజలే జగన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయి...**

**- తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు**




**తిరుపతి, మేజర్‌న్యూస్:**

పోర్న్ సినిమాల స్పెషలిస్ట్ రామ్ గోపాల్ వర్మ వ్యూహం సినిమాను రిలీజ్ చేస్తే ఏపీ తెలంగాణలలోని తెలుగు యువత అడ్డు కుంటోందని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనిమిని రవి నాయుడు హెచ్చరించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవి నాయుడుతో పాటు తెలుగు యువత తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్ మాట్లాడారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ల పాలన అంత జగన్ రెడ్డి తుగ్లక్ పాలనగా తయారైంది అన్నారు. రాష్ట్రాన్ని మరో 20 సంవత్సరాల పాటు అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాలతో ఆడుకున్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి త్వరలో ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి అన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఉద్యోగాలు లేక వేలాది మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవడంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినా ఎన్నో వేలాది పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని ఆవేదన వ్యక్తం ...2లో...

### క్రీడా స్ఫూర్తి తో గెలుపు ఓటములను

# సమానంగా చూడాలి

**- రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రా రెడ్డి**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**

పోటీదారులు క్రీడలలో ఓడినా గెలిచినా క్రీడ స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వినూత్నంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను రాష్ట్ర స్థాయిలో ప్రారంభించడం జరిగిందని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక మెసా నికల్ గ్రౌండ్ నందు ఆడుదాం ఆంధ్ర క్రీడల ప్రారంభోత్సవ సంబరాలు అంబ రాన్నంటాయి. జిల్లాలో క్రీడా సంబరాలను రాష్ట్ర విద్యుత్, అటవీ మంత్రి, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్, చిత్తూరు ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ అముద క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ అముద, ఎస్పీ రిషాంత్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ సురేష్, జడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయ రెడ్డి, చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. క్రీడా పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమం జ్యోతి ...2లో...

### అట్టహాసంగా ప్రారంభమైన

# ఆడుదాం -ఆంధ్రా క్రీడా పోటీలు

**- యువతలోని ప్రతిభను గుర్తించడానికే ఈ క్రీడలు : డిప్యూటీ సి.ఎం. నారాయణ స్వామి**

**- ఆరోగ్యకర శరీరం, ఆరోగ్యకర ఆలోచనలకే ఈ క్రీడల నిర్వహణ : జిల్లా కలెక్టర్ వెంకటరమణ రెడ్డి**



**తిరుపతి, మేజర్‌న్యూస్:**

.ముఖ్యమంత్రి ఏ పనిచేసినా ఒక చరిత్ర అని క్రీడాకారుల గుర్తింపు, యువత ప్రతిభను గుర్తించి వారి దేహదారుఢ్యం, మేదస్సు పెంచడం లక్ష్యంగా దేశంలోనే వినూత్నరీతిలో ఆడుదాం ఆంధ్రా క్రీడలు నిర్వహణకు శ్రీకారం చుట్టారని డిప్యూటి సి ఎం కె.నారాయణ స్వామి అన్నారు. స్థానిక నెహ్రూ మునిసిపల్ హైస్కూల్ మైదానంలో జిల్లా వ్యాప్తంగా క్రీడల నిర్వహణ డిప్యూటి ...2లో...

### శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కార్మికులు సమ్మె



**తమ డిమాండ్లు సాధన కొరకు శ్రీకాళహస్తి**

**- మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మె**

**- శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

తమ న్యాయపరమైన డిమాండ్లు సాధన కోసం శ్రీకాళహస్తి మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెకు పూనుకున్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట సిఐటియు, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల మున్సిపల్ పారిశుధ్య విభాగం కార్మికులు ...2లో...

### క్రీడలతో మానసిక ఉల్లాసం.. శారీరక దృఢత్వం

**- మట్టిలో మాణిక్యాలను వెలికితీయడమే.**

**- ఆడుదాం ఆంధ్రా..ముఖ్య ఉద్దేశ్యం**

**- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**- చంద్రగిరి, పద్మావతీపురంలో ప్రారంభించిన తుడా చైర్మన్**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

క్రీడలతో మాన సిక ఉల్లాసం, శారీరక దృఢత్వం లభిస్తుందని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలో మాణిక్యాలను వెలికితీసి అంతర్జాతీయ వేదికలపై పోటిపడేలా తీర్చిదిద్దడం లక్ష్యంగా "ఆడుదాం ఆంధ్రా.. మనందరి ఆట" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం చంద్రగిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, తిరుపతి రూరల్ మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో "ఆడుదాం ఆంధ్రా.. కార్యక్రమాన్ని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ...2లో...

# టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో ముఖ్య నిర్ణయాలు



**తిరుమల, మేజర్‌న్యూస్:**

టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి అధ్యక్షతన మంగళవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య నిర్ణయాలు ఇలా ఉన్నాయి. ఈనెల 23, 24వ తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా స్వామివారి దర్శనం కోసం వచ్చిన వేలాది మంది సామాన్య భక్తులు, విఐపిలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చక్కటి ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు టీటీడీ ఉద్యోగుల ఇళ్లస్థలాల పంపిణీ వివిధ దశల్లో చేయడం జరుగుతుంది. ఇందుకు సంబంధించి మొదటి దఫా డిసెంబరు 28న 3,518 మందికి ఇళ్లస్థలాలు పంపిణీ చేస్తాం. రెండో దఫా జనవరి మొదటి వారంలో 1500 మందికి ఇళ్లస్థలాల పంపిణీ చేపడతాం. మూడో దఫాలో ఏర్పేడు సమీపంలోని పాగాలి వద్ద 350 ఎకరాల భూమి కొరకు కలెక్టరును కోరడం జరిగింది. దీని వలన 5 వేల మందికి లబ్ధి చేకూరుతుంది. వీరికి కూడా ...2లో...

సూర్య

బుధవారం
27 డిసెంబర్ 2023

# వ్యూహం సినిమా రిలీజ్ చేస్తే....

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. జిల్లాకు చెందిన ఆర్కే రోజా ఏ క్రీడలో రాణించారని క్రీడల శాఖను కేటాయించారని ప్రశ్నించారు. మంత్రి రోజాకు ఏ రంగంలో ప్రావీణ్యత ఉందో రాష్ట్ర ప్రజలందరికీ బాగా తెలుసు అన్నారు. రోజాను అమ్మ అని పిలవాలన్నా కూడా సిగ్గేస్తుందని ఎద్దేవ చేశారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో యువతను మోసగిస్తున్నారని, సన్యాసి ముఖ్యమంత్రి, దద్దమ్మ మంత్రులారా క్రీడా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పుడు భర్తీ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. వాలంటీర్లు అంగన్వాడీ కార్యకర్తలు మున్సిపల్ కార్మికుల అందరూ నిన్ను అడ్డుకునే రోజులు దగ్గరపడ్డాయన్నారు. రాజధాని అమరావతి తో ఆడుకొని నాశనం చేశావని, పరిశ్రమలు పెట్టుబడులతో ఆడుకున్నావని పక్క రాష్ట్రాలకు తరిమేశావన్నారు.నిరుద్యోగులను జాబ్ క్యాలెండర్ పేరుతో ఆడుకున్నావని,వేలాదిమంది నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమయ్యావున్నారు.రాష్ట్రంలోని విద్యా వ్యవస్థతో ఆడుకుని సర్వనాశనం చేసిన ఘనత జగన్ రెడ్డి దేని అన్నారు. నిరుపేదలకు రూపాయికి అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను మూయించి ఆకలితో అలమటించేలా చేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని చెప్పారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి దళిత గిరిజనుల నోరు కొట్టావని ఆరోపించారు. అనంతరం తెలుగు యువత తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ సభ్య సమాజం వెలివేసిన దర్శకుడు రాంగోపాల్ వర్మ ను కుటుంబమే వెలివేసిందన్నారు. పోర్న్ సినిమాలు తీయటంలో సిద్ధహస్తుడు రాంగోపాల్ వర్మ అని విమర్శించారు. వ్యూహం సినిమాలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు, లోకేష్ లపై అసభ్యకర సన్నివేశాలు ఉంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అనంతరం వ్యూహం సినిమా విడుదలను రద్దు చేయాలని ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సమావేశంలో తెలుగు యువత తిరుపతి నగర అధ్యక్షులు కరణం సందీప్, శ్రీనివాస్ యాదవ్, రంజిత్, శ్రీరాం బాబి, లోకేష్ రాయల్, నవీన్, జనార్ధన్ పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన...

(మొదటిపేజీ తరువాయి)

సి ఎం ముఖ్య అతిధిగా హాజరై జ్యోతిని వెలిగించి, క్రీడా టార్చ్ రిలేను జిల్లా క్రీడాకారులకు అందించి, మస్కట్ లోగో ను, జాతీయ జెండా , ఆడుదాం ఆంధ్రా జెండా ను ఆవిష్కరించి, క్రీడల ప్రతిజ్ఞా చేపట్టగా సభాధ్యక్షులుగా జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణా రెడ్డి, అతిధులుగా నగరపాలక కమిషనర్ హరిత, నగరపాలక మేయర్ శిరీషా, డిప్యూటి మేయర్లు భూమన అభిని రెడ్డి, ముద్రనారాయణ, కార్పొరేటర్లు పాల్గొన్నారు. డిప్యూటి సి ఎం మాట్లాడుతూ క్రీడాకారులను గుర్తించి దేశ, ప్రపంచ స్థాయి పోటీల్లో యువతను భాగస్వామ్యం చేయాలని ముఖ్యమంత్రి ప్రతి ఏటా డిసెంబర్ మాసంలో జరిగేలా నిర్ణయించారని అన్నారు. పేదలకు విద్యను అందిస్తే సంపద అందించినట్లే అని గుర్తించి కులం మతం పార్టీ వంటివి చూడక అమ్మ ఒడి పథకం పెట్టారని, ప్రభుత్వ బడులలో ఇంగ్లీష్ మీడియం, విద్యాకానుక పేరుతొ యునిఫా0తో సహా పుస్తకాలు అందిస్తున్నారని అన్నారు. దేశ చరిత్రలో పేదలకు 35 లక్షల ఇళ్ళు మంజూరు , మహిళలకు ఆసరా పేరుతొ రుణాల మాఫీ చేసిన ఘనత మన ముఖ్యమంత్రిదేనని అన్నారు. తిరుపతి నగరంలో శాసనసభ్యులు కరుణాకర రెడ్డి ఇప్పటికే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారని, కరుణ గల వ్యక్తి కుమారుడు అభినయ్ ఇప్పుడు తిరుపతి నగర రూపురేఖలు మార్చుతూ మన్నలు పొందుతూ తండ్రికి తగ్గ కొడుకుగా వున్నారని ఆదరించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆడుదాం -ఆంధ్రా క్రీడా పోటీలు రాష్ట్ర చరిత్రలోనే మొదటిదని , ప్రస్తుత సమాజంలో టీవిలకు, సెల్ ఫోన్లకు అనికితం అయి మనుషల మధ్య సంబంధాలు దూరమవుతున్నాయని వాటిని ఈ క్రీడలతో అధిగమించ వచ్చని అన్నారు. గత నాలుగునెలలుగా అధికారులు నిర్వహణపై దృష్టి పెట్టారని, క్రీడల నిర్వహణ ఆషామాషీ కాకుండా ఆన్ లైన్ రిజిస్ట్రేషన్లు, సచివాలయ స్థాయి నుండే అవగాహన, 2 కె రాన్ వంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభిస్తున్నామని అన్నారు. ట్రోపీలు వంటివాటిపై శ్రమించారని ఇప్పటికే 1 లక్ష 70 వేలకు పైగా క్రేదాకరులు, నగర మేయర్ డా.శిరీషా మాట్లాడుతూ క్రీడలకు నగరపాలక సంస్థ ఇదివరకే ప్రాముఖ్యతనిచ్చి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు శాసన సభ్యులు భూమన అన్న సహకారంతో ఘనంగా నిర్వహించమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు ఆడుదాం ఆంధ్రా క్రీడల నిర్వహణకు పిలుపునిచ్చారని ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. నగర ఉప మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ చరిత్రలోనే రాష్ట్ర స్థాయిలో మొదటిసారిగా పెద్దత్తున క్రీడల నిర్వహణ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిదేనని అన్నారు. ప్రతి ఏటా ఏడాది చివరిలో ఆడుదాం ఆంధ్రా నిర్వహణ జరగనున్నదని అన్నారు. యువత పెడదారి పట్టకుండా మంచిమార్గంలో నవడాలని, ప్రభుత్వం ఆదరణ ఇస్తున్నదని ఈ క్రీడల్లో పాల్గొని ప్రతిభ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి సయ్యద్ సాహెబ్, బాట్ మింటన్ అంతర్జాతీయ క్రీడాకారుడు సృజన, కార్పొరేటర్లు, క్రీడాకారులు, అధికారులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం..

(మొదటిపేజీ తరువాయి)

సందర్భంగా తుడా ఛైర్మెన్ మాట్లాడుతూ.. క్రీడలతో మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. స్పోర్ట్స్ కోటాలో ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో తొలిసారిగా గ్రామ వార్డు, సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మెగా క్రీడా పోటీలను 47 రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. తుడా ఛైర్మెన్ క్రీడాకారులను పరిచయం చేసుకోవడంతో పాటు చంద్రగిరిలో కబడ్డీ అడారు. పద్మావతీ పురంలో క్రికెట్ క్రీడలో బ్యాటింగ్ చేసి అలరించారు. విజేతలను అభినందించారు. 16 సంవత్సరాల పైబడిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, బాడ్మింటన్ డబుల్స్ క్రీడలు యువత జీవన శైలిని ప్రోత్సాహించచడంలో కీలకంగా వ్యవహరిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కీడా స్ఫూర్తి తో గెలుపు ఓటములను ...

(మొదటిపేజీ తరువాయి)

ప్రజ్వలనతో జాతీయ జెండా, ఆడుదాం ఆంధ్ర జెండాను ఆవిష్కరణతో కార్యక్రమం జరిగింది. జిల్లా తరపున ఆడుదాం ఆంధ్ర అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్న కబడ్డీ పోటీలలో జాతీయస్థాయిలో రాణించిన సదుం మండలంకు చెందిన డి.గుల్జార్, ఖోఖోలో జాతీయస్థాయిలో రాణించిన చిత్తూరు జిల్లా చెందిన ఎ. రాజ్ కుమార్, పవర్ లిఫ్టింగ్ లో అంతర్జాతీయ స్థాయిలో రాణించిన గుర్రంకొండ మండలం నకు చెందిన కె. శ్రీలక్ష్మి లను, రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భగనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ లు అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వినూత్నంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రూపొందించి ప్రారంభించారని, యువత, విద్యార్థులు ఉత్సాహంగా క్రీడా సంబరాల్లో పాల్గొన్నాలని కోరారు. రాష్ట్రంలోని యువత క్రీడలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని తెలిపారు. నియోజకవర్గ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విజేతలకు నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా క్రీడా పోటీలలో పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు, పిఈడి లు శిక్షణ ఇస్తున్నారన్నారు. క్రీడలలో పాల్గొనే ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పాల్గొని గెలుపు, ఓటములను సమాన దృష్టితో చూడాలన్నారు. జెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక పండుగ వాతావరణంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లాలోని 31 మండలాలలో గల సచివాలయాలు, మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థ పరిధిలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. అడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా దేహదారు ఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందింప చేసుకోవచ్చునని, క్రీడా స్ఫూర్తితో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామీణ క్రీడలు ఖోఖో, కబడ్డీ లు కనుమరుగవుతున్న నేపథ్యంలో ఈ ఆటలను బ్రతికించే విధంగా కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ మేరకు జిల్లాలో 612 సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. దాదాపు నెల రోజులు నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రలో భాగంగా క్రికెట్, ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడలకు సంబంధించి టీం లను ఏర్పాటు చేయడం, ఆట మైదానాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. గ్రామ స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతిగా కిట్ లను అందించి మండల స్థాయి క్రీడలలో పాల్గొనే అవకాశం కల్పించడం జరుగుతుందని, మండల స్థాయిలో విజేతలకు ప్రొఫెషనల్ కిట్ లను బాహుకరించి నియోజకవర్గ స్థాయి క్రీడలలో పాల్గొనే అవకాశం కల్పించడం జరుగుతుందని, నియోజకవర్గ స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతి అందించి జిల్లా స్థాయి, జిల్లా స్థాయి విజేతలకు నగదు బహుమతి, రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల కొరకు ఆన్ లైన్ లో రిజిష్ట్రేషన్ కు అవకాశం ఉందని, ఔత్సాహికులు రిజిస్టర్ చేసుకోవచ్చునన్నారు. గెలుపోటములతో నిమిత్తం లేకుండా సచివాలయ పరిధి నుండి పండుగ వాతావరణంలో క్రీడా స్ఫూర్తిని నింపుకుని కార్యక్రమం జరగాలని కోరుకుంటున్నానన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీసే అవకాశం ఉంటుందన్నారు. చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించారని, సచివాలయ పరిధి నుండి జిల్లా స్థాయి వరకు ఒక నెల రోజులు పండుగ వాతావరణంలో క్రీడా సంబరాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్న వారు పోటీతత్వంతో పాల్గొన్నాలని తెలిపారు. ముఖ్యమంత్రి గత నాలుగున్నర సంవత్సర కాలంలో అనేక సంక్షేమ, అభివృద్ధి, కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో విద్య, వైద్యం, క్రీడలు వంటి రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, 5 క్రీడాంశాలతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ క్రీడా కార్యకమం నిర్వహిస్తున్నారన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో చిత్తూరు జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి కమిషనర్ అరుణ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ బాలాజీ హౌసింగ్ డిఆర్డిఎ,డ్వామా పీడీలు పద్మనాభం, తులసి, గంగాభవాని, సంబంధిత అధికారులు క్రీడాకారులు పీఈటిలు, ప్రజాప్రతినిధులు మహిళలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి మున్సిపాలిటీ...

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం నిరసన తెలియజేశారు. మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెకు సిఐటియు అనుబంధ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ పెడరేషన్ యూనియన్ జిల్లా కార్యదర్శి గోపీనాథ్ ముఖ్య అతిథిగా హాజరై సంఘీభావం తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ నిరంకుశ విధానాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 123 మున్సిపల్ కేంద్రాల్లోని సుమారు 50 వేల మంది మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం కార్మికులు నేడు రోడ్డెక్కాల్సి వచ్చిందని వాపోయారు. ప్రతిపక్ష నేతగా మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన జగన్, అధికారంలోకి వచ్చాక మడమ తిప్పడం సమంజసమా..? అంటూ ప్రశ్నించారు. సమాన పనికి సమాన వేతనం ఊసే మరిచాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో మీకు మించిన వారియర్స్ లేరంటూ వేన్నోళ్ళా పొగిడించిన జగన్, మీకు లక్ష జీతం ఇచ్చినా తక్కువేనని చెప్పినట్లు గుర్తు చేశారు. మరి వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర ఏళ్ళు గడిచిపోతున్నా ఇచ్చిన హామీలను ఎందుకు మరిచారంటూ మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగొచ్చి మున్సిపల్ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను సత్వరమే పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామనీ, అన్ని ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీలను కలుపుకొని ముందుకు సాగుతామని హెచ్చరించారు. ఏఐటియూసి నాయకులు జనమాల గురవయ్య, మించల శివకుమార్, సిఐటియు నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గంధం మణి, వెంకటేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో...

(మొదటిపేజీ తరువాయి)

ఫిబ్రవరిలో ఇళ్లస్థలాల పంపిణీకి చర్యలు తీసుకుంటాం. దీంతో విశ్రాంత ఉద్యోగులకు, ఉద్యోగులందరికీ ఇళ్లస్థలాలు అందించినట్టు అవుతుంది. ఈ ఇళ్లస్థలాలను ప్రభుత్వం నుండి టీటీడీ కొనుగోలు చేసి అభివృద్ధి చేసి ఉద్యోగులకు అందిస్తుంది. ఈ మొత్తాన్ని ఉద్యోగులు తిరిగి టీటీడీకి చెల్లిస్తారు. సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా ఫిబ్రవరి నెలలో తిరుమలలో పీఠాధిపతులు, మఠాధిపతుల సదస్సు నిర్వహించాలని నిర్ణయించాం. దేశంలోని ప్రముఖ పీఠాధిపతులు, మఠాధిపతులను సదస్సుకు ఆహ్వానిస్తాం. శ్రీవారి పోటు కార్మికులకు 10 వేలు వేతనం పెంచాలని నిర్ణయం. అదేవిధంగా ఎంతో కష్టంతో కూడిన విధులు నిర్వహిస్తున్న వాహనబేరర్లు, ఉగ్రాణం కార్మికులను స్కిల్డ్ కేటగిరీగా గుర్తించి తగిన వేతనం పెంపునకు నిర్ణయం. వందల సంవత్సరాలుగా శ్రీవారి ఆలయ అర్చక కైంకర్యాలను పర్యవేక్షిస్తున్న పెద్దజీయర్ మఠానికి 60 లక్షలు, చిన్నజీయర్ మఠానికి 40 లక్షలు ఆర్థిక సహకారం పెంపునకు నిర్ణయం. టీటీడీలోని పలు విభాగాల్లో వర్క్ కాంట్రాక్టు పద్ధతిలో సేవలందిస్తున్న కార్మికులకు వేతనాలు పెంచడం జరిగింది. స్కిల్డ్ కార్మికులకు 15 వేల నుండి 18,500/-కు, సెమిస్కిల్డ్ కార్మికులకు 12 వేల నుండి 15 వేలకు, అన్‌స్కిల్డ్ కార్మికులకు 10,340 నుండి 15 వేలకు పెంచడం జరిగింది. జిఓనం. 110 ప్రకారం కల్యాణకట్టలో విధులు నిర్వహిస్తున్న పీస్‌రేట్ క్షురకులకు నెలకు 20 వేలు కనీస వేతనం చెల్లించేందుకు ఆమోదం. 14.47 కోట్లతో తిరుమలలోని ఔటర్ రింగ్ రోడ్డులో గోగర్భం డ్యామ్ సర్కిల్ వరకు శాశ్వత క్యూలైన్ల నిర్మాణానికి టెండరు ఖరారుకు ఆమోదం. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి సత్రం(రెండో సత్రం) స్థానంలో జిఎస్టీ కాకుండా 209.65 కోట్లతో అచ్యుతం వసతి సముదాయం, శ్రీకోదండరామస్వామి సత్రం(మూడో సత్రం) స్థానంలో జిఎస్టీ కాకుండా 209.65 కోట్లతో శ్రీపథం వసతి సముదాయం నిర్మాణానికి టెండర్లు ఆమోదం. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో పాలనా సౌలభ్యం కోసం 6.15 కోట్లతో సెంట్రల్లైజ్డ్ రికార్డు స్టోర్ నిర్మాణానికి టెండరు ఆమోదం. దూరప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు తమ బస్సులు, ఇతర వాహనాలను అలిపిరిలో పార్క్ చేసి తిరుమలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. ఇక్కడ 7.31 కోట్లతో వంటషెడ్లు, మరుగుదొడ్ల బ్లాక్‌లు, ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, శాశ్వత క్యూలైన్ల ఏర్పాటుకు టెండరు ఖరారుకు ఆమోదం. అదేవిధంగా, అలిపిరిలో 7.24 కోట్లతో నూతన పార్కింగ్ ప్రాంతాల ఏర్పాటుకుప్రాంతంలో బిటి రెన్యువల్ రోడ్డు ఏర్పాటుకు టెండరు ఆమోదం. తిరుమల హెచ్‌విసి ప్రాంతంలో మిగిలి ఉన్న కాటేజీల్లో 1.82 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పనులు, మరమ్మతులు చేపట్టేందుకుకల్పిస్తున్నాం. ఈ సమావేశంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, పలువురు బోర్డు సభ్యులు, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం పాల్గొన్నారు.

సూర్య



## యువకుడు ఆత్మహత్య

**పుంగనూరు, మేజర్ న్యూస్:** ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం పుంగనూరు పట్టణంలో చోటు చేసుకుంది. స్థానిక బాలాజీ కాలనీ కి చెందిన మణి (23) ఇంట్లోనే ఉరేసుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అప్పులు ఇచ్చినవారు ఒత్తిడి చేయడంతో ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికుల సమాచారం.

## ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంపీపీ సురేందర్ రెడ్డి



**కల్లూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను పులిచెర్ల మండలం ఎంపీపీ సురేందర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడల్లో రాణించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయంతో పాటు, బహుమతులను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కల్లూరు ,పులిచెర్ల ,మంగళంపేట తదితర ప్రాంతాల్లో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను అధికారులు ప్రజాప్రతినిధులు ప్రారంభించడం జరిగింది. యువతీ యువకులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్ బాబు, తాసిల్దార్ శేషగిరిరావు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ పార్టీ 99 వ ఆవిర్భావ దినోత్సవం

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా,సత్యవేడు నియోజకవర్గం, వరదయ్యపాలెం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ(సీపిఐ)99వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వరదయ్యపాలెం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తి రవి,సిపిఐ జెండాను ఆవిష్కరించారు.కేకు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేశారు.సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఎంతో మంది పేద బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం అయ్యే దిశగా అడుగులు వేస్తున్న పార్టీ సీపీఐ అని అన్నారు.గత 99 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేసిన ఘనత తమ పార్టీదేనని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి తరుణ్ కుమార్,సీనియర్నాయకులు దొడ్డి సిద్దలయ్య, పొన్నేరి బాలగురునాథం, నావ కృష్ణమూర్తి, వీరాస్వామి, నాగార్జున,మురళి,చంద్ర,ఆశ వర్కర్ వాణి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ప్రశ్నించే ఏకైక గొంతు పవన్ కళ్యాణ్

- అధికారంలోకి వస్తే అన్ని సమస్యలను పరిష్కరిస్తాం
- ఉద్యోగ భద్రత కల్పించని ప్రభుత్వం
- జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి, మేజర్న్యూస్ :** రాష్ట్రంలో ఏ సమస్య వచ్చినా... ఎవరు సమస్యల్లో ఉన్నా... ఆ సమస్య గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఏకైక గొంతు పవన్ కళ్యాణ్ అన్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. మంగళవారం తిరుపతిలో సమగ్రశిక్షా అభియాన్ , అంగన్ వాడీలు చేస్తున్న ఆందోళన కార్యక్రమాల్లో వేర్వేరుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాటతప్పను మడమ తిప్పను అని ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సిఎం జగన్ తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు, అంగన్ వాడీ వర్కర్లు రోడ్డు మీద కూర్చోవడానికి కారణం సిఎం జగన్ ఇచ్చిన హామీలేనన్నారు. బటన్ నొక్కి కొన్ని వేల మందికి సాయం చేస్తున్నానని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి... వెట్టి చాకిరి చేస్తున్న అంగన్ వాడీ వర్కర్లు, సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లను అదే



బటన్ నొక్కి నెరవేర్చాలని కోరారు. హామీ ఇచ్చే ముందు అది నెరవేర్చగలమా? లేదా? అని తెలుసుకున్నాకే హామీ ఇవ్వాలన్నారు. సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి ఇప్పుడు అది సాధ్యం కాదంటూ సమాధానం చెప్పడం సిగ్గుచేటన్నారు. సులభ్ కార్మికుల సమస్యలను, ఎఫ్ఎంఎస్ సిబ్బంది, టిటిడి ఒప్పంద అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. అంగన్ వాడీ వర్కర్ల సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టిలో ఉన్నాయని ఆయన కూడా మద్దతు తెలిపారన్నారు. త్వరలోనే తమ ప్రభుత్వం రాబోతోందని, కచ్చితంగా సాధ్యాసాధ్యాల మేరకు సమగ్రశిక్షా అభియాన్, అంగన్ వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

**వంగవీటి రంగాకు నివాళులర్పించిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్:** వంగవీటి మోహన్ రంగా 35వ వర్ధంతి సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. మంగళవారం స్థానిక నాలుగు కాళ్ల మండపం వద్ద రంగా అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రంగా సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు, రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, రాయలసీమ మహిళా కోర్డినేటర్ ఆకుల వనజ, జిల్లా కార్యదర్శి ఆనంద్, బాబ్జి, బాటసారి, తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి, ఉపాధ్యక్షులు పార్థు, లక్ష్మి, నగర ప్రధాన కార్యదర్శి దినేష్ జైన్, రుద్ర కిషోర్ , రాజేష్ ఆచారి, నగర కార్యదర్శులు, చరణ్ రాయల్, కిరణ్ కుమార్, లోకేష్, బాలాజీ, హేమత్, పురుషోత్తం, సాయికుమార్, మనోజ్ కుమార్, గౌస్ బాషా, సీనియర్ నాయకులు చందు, వంశీ, తిరుపతి అర్బన్ అధ్యక్షులు జనసేన సాయి, జనసైనికులు రవి, మోహిత్, ఇంద్ర, బాలాజీ, వీరమహిళలు దుర్గ, వరలక్ష్మి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆప్ ప్రజా చైతన్య యాత్ర ప్రారంభం




**తిరుపతి కార్పొరేషన్, మేజర్న్యూస్:** ఆమ్ ఆద్మీ పార్టీ సామాన్యుడి శంఖారావం ప్రజా చైతన్య యాత్రను మంగళవారం ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచలపతి ప్రారంభించారు. ముందుగా బొంతాలమ్మ ఆలయంలో ప్రజా చైతన్య యాత్ర కరపత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అసెంబ్లీ కన్వీనర్ బొంతల రాజేష్ రాయల్ చే చేపట్టనున్న సామాన్యుడి శంఖారావం ప్రజా చైతన్య యాత్రను ఆరంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచలపతి మాట్లాడుతూ అవినీతి రహిత పాలన అందిస్తున్న ఏకైక పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ అన్నారు. ఆదర్శ నాయకుడు అరవింద్ అడుజాడల్లో రాష్ట్రంలో పార్టీని దినదిన అభివృద్ధి పరుస్తూ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి ఆర్.మనీ నాయుడు ఆదేశాలతో రానున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను ఎంపిక చేసి వారి విజయానికి నేటి నుంచి ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ కన్వీనర్ బొంతల రాజేష్ రాయల్ మాట్లాడుతూ ఈ సామాన్యుడి శంఖారావం యాత్రను నేటి నుంచు ఎన్నికల వరకు నిర్వహిస్తామనీ, ప్రతి ఒక్క కార్యకర్త, సామాన్య ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా మా దృష్టికి తీసుకొస్తే వాటిని సంబంధిత అధికారులకు తెలియపరిచి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరి బాలసుబ్రమణ్యం, రాష్ట్ర నాయకులు కొడివాక చందు, జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఐరాల లోకేష్ రెడ్డి సంఘీభావం తెలియజేసి ప్రజలందరూ స్వచ్ఛందంగా ఆమ్ ఆద్మీ పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. ఇందు కొరకు పార్టీ హెల్ప్ లైన్ నెంబర్ 1800 8197874 నెంబర్ కు సంప్రదించాలన్నారు. సామాన్యుడి శంఖారామ ప్రజా చైతన్య యాత్ర భాగంగా తిమ్మనాయుడుపాలెం తో పాటు రెడ్డి భవన్, ఉపాధ్యాయ నగర్ పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు కరపత్రాలు అందించి పార్టీ విధివిధానాలు తెలియపరిచి సభ్యులుగా నమోదు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ నాయకులు మహేష్ బాబు, నరసింహారెడ్డి, చంద్రబాబు, శేఖర్, ఉత్తరాది విజయకుమార్, గురు పాల్గొన్నారు.

## గుడిపాల పోలీస్ స్టేషన్ నందు వాహనాల వేలం

**గుడిపాల మేజర్ న్యూస్ :** గుడిపాల మండల కేంద్రంలో గుడిపాల పోలీస్ స్టేషన్ నందు వివిధ రకాల కేసులలో పట్టుబడ్డ వాహనాలను రవాణా శాఖ మరియు ఎక్సేంజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాలు వేలం వేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. రేపు ఉదయం 10 గంటలకు వేలంపాట ద్వారా వాహనాలను సొంతం చేసుకోవచ్చని ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

## ఆడుదాం ఆంధ్ర కాదు ఉద్యోగాలు కల్పించండి



**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్న్యూస్:** ఆడుదాం ఆంధ్ర కాదని యువతకు ఉద్యోగాలు కల్పించాలని, ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఆడుకుంటున్న జగన్ను త్వరలోనే ప్రజలు ఆడుకోబోతున్నారని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు విమర్శించారు. తిరుపతి స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నాలుగున్నర సంవత్సరాల తొమ్మిది నెలల పాలనలో పరిపాలన చేతకాలేదు కాబట్టి ఆడుదాం ఆంధ్ర అనే పేరుతో నిరుద్యోగ యువకులను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వంలో వేలాదిమంది నిరుద్యోగ యువకులు ఆత్మహత్యకు పాల్పడ్డారని వందల పరిశ్రమలు ఏపీని వదిలి వెళ్ళిపోయాయని అందుకే నేడు యువత యువకులు పక్క రాష్ట్రాలకు వలస వెళు తున్నారని ఎద్దేవ చేశారు. క్రీడా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను విడుదల చేయకుండా ఆంధ్రప్రదేశ్లో క్రీడాకారుల జీవితాలను నాశనం చేశారని యువతను మభ్యపెట్టే ఆలోచన మానుకోవాలని హెచ్చరించారు. రోజా ఏ క్రీడలో రాణించారని క్రీడా శాఖను కేటాయించారని ఏ రంగంలో ప్రావీణ్యమో రాష్ట్ర ప్రజలందరికీ బాగా తెలుసని విమర్శించారు. సభ్య సమాజం అసహ్యించుకునే వ్యక్తి రామ్ గోపాల్ వర్మ ని జగన్ సినిమా తీయించుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వ్యూహం సినిమాలో చంద్రబాబు లోకేష్ లపై అసభ్యకర సన్నివేశాలు ఉంటే థియేటర్ల వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలో తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనండి



**పుంగనూరు, మేజర్ న్యూస్:** 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ప్రతిభను కనబరచాలని మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష అన్నారు. మంగళవారం స్థానిక శుబారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణంతో కలిసి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లలిత, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, పట్టణ పార్టీ అధ్యక్షుడు జయరాం, కౌన్సిలర్లు భారతి, నర్సింహులు, రామకృష్ణంరాజు, నాయకులు కొండవీటి నరేష్ ,ఖాదర్, రాజేష్, సురేష్, కిషోర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లపై ప్రసార మాధ్యమాల్లో వస్తున్న వార్తలు అవాస్తవం

: డిఆర్ఓ రాజశేఖర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్న్యూస్:** వాలంటీర్ల పై వివిధ ప్రసార మాధ్యమాల్లో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని డిఆర్ఓ ఎన్. రాజశేఖర్ తెలిపారు. మంగళవారం డి ఆర్ ఓ ఛాంబర్ నందు వాలంటీర్ లు సమ్మె పై వాలంటీర్లు వ్రాతపూర్వకంగా వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్ల సమ్మె అంటూ వివిధ ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియా, వార్తా పత్రికలలో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవరమని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో పూర్తిగా సహకరిస్తామంటూ వాలంటీర్లు జిల్లా కలెక్టర్ కు వివరణ ఇవ్వడం జరిగిందని, దీని ద్వారా ఇతర జిల్లాల్లోని వాలంటీర్ల సందేహాలకు నివృత్తి అవుతుందని అన్నారు. వాలంటీర్ల సమస్యలను ప్రభుత్వం పూర్తిగా అర్థం చేసుకుంటూ పరిష్కారం అందిస్తున్నదని తెలిపారని, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో వాలంటీర్లు పాలుపంచుకోవడం జరిగిందన్నారు. జిల్లా వాలంటీర్ ల సంఘం అధ్యక్షుడు కె. వేణు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోని వాలంటీర్లు 31 డిసెంబర్ నుండి సమ్మెలో వెళ్లనున్నారని వివిధ ప్రసార మాధ్యమాల్లో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని, ఎటువంటి సమ్మెలో పాల్గొనడం లేదని, దీనిని ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులకు చేరవేయడంలో ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డికి పూర్తిగా సహకరిస్తామని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాల నిర్వహణలో భాగస్వాములు కావడం జరిగిందన్నారు. వాలంటీర్లను ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి మాట్లాడుతూ వాలంటీర్ కు నాయకత్వ లక్షణాలు పెంపొందించడం జరుగుతున్నదని, వాలంటీర్ల అభ్యున్నతికి భవిష్యత్తులో కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని హామీ ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజలకు సేవ చేస్తూ, మా విధులను బాధ్యతగా నిర్వహిస్తామని తెలిపారు.



## ఆడుదాం ఆంధ్రా ప్రారంభం

**లాంఛనంగా ప్రారంభించిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం**



**చౌడేపల్లి (మేజర న్యూస్) :** మండలంలోని 19 గ్రామ పంచాయతీ లలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని స్థానిక సర్పంచి ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది కలిసి లాంచనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి మండల స్థాయి నాయకులు జడ్పిటిసి దామోదరయాజు ఎంపీడీవో సుధాకర్ స్థానిక తహసీల్దార్ మాధవ రాజు స్థానిక ఎంపీటీసీ మునెమ్మ సర్పంచ్ విజయ కుమారి వైసిపి నాయకులు రవికుమార్ వైసీపీ నాయకుడు పెద్దన్న వార్డ్ మెంబర్ మురళీ ప్రసాద్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి రహిత తిరుపతి జిల్లా లక్ష్యం

**: జిల్లా కుష్టు నివారణ అధికారిణి అరుణ సులోచనా దేవి**

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

కుష్టు వ్యాధిల రహిత తిరుపతి జిల్లా లక్ష్యంగా ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని జిల్లా కుష్టు, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారిణి డాక్టర్ అరుణ సులోచనా దేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి రోగుల గుర్తింపుకు అవగాహన కార్యక్రమన్ని నేటి నుంచి నుండి జనవరి 12 వరకు మొత్తం 17 రోజులు నిర్వహించ బడుతుందన్నారు. కుష్టు వ్యాధి గుర్తింపు అవగాహన సందర్భంగా ఇంటింటికీ సచివాలయ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వెళ్లి వారికి పూర్తి సహకారం అందిస్తారన్నారు. అనుమానం ఉన్నట్లైతే పరీక్ష చేయించుకోవాల్సి ఉంటుందని, వ్యాధి నిర్ధారణ అయిన రోగులకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎండిటి మందులు పూర్తి ఉచితంగా అందజేస్తామని తెలిపారు. కుష్టు వ్యాధి రహిత తిరుపతి జిల్లా లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా సమన్వయంగా పనిచేసి సహకారం అందించాలని తెలిపారు.

## క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**

క్రీడల పట్ల యువత మక్కువ పెంచుకోవాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం రొంపిచెర్ల మండలంలో ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతీ, యువకులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని అన్నారు. క్రీడా పోటీలు పండుగ వాతావరణంలో జరిగాయి. మహిళలు వివిధ ఆటల పోటీలలో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నత ఆశయంతో ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామీణ స్థాయి క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీసి అత్యుత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్ది జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తయారు చేయడం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, నూలు రెడ్డెప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు దేవులపల్లి హరినాథ రెడ్డి, మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, ఎంపీడీఓ రాజేంద్ర, తహసీల్దార్ అమరనాథ్, ఎంఈఓ ఇందిర, శ్రీనివాసులు, ఎంపీటీసీలు రమణమ్మ, లక్ష్మీ, సర్పంచ్ లు సుధారాణి, అన్సర్ బాషా, హేమలత, నాగిరెడ్డి, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఆప్ ద్వారా మాత్రమే

# సామాన్యుడి అభివృద్ధి సాధ్యం!

**వరదయ్యపాలెంలో సామాన్యుడి శంఖరావం!!**



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్ :** ఆమ్ ఆద్మీ పార్టీ ద్వారా మాత్రమే సామాన్యుడు అన్నివిధాలుగా అభివృద్ధి సాధించగలడని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొప్పన శ్రీనివాస్ పేర్కొన్నారు. పార్టీ సత్యవేడు నియోజకవర్గ కన్వీనర్ మొరుంపల్లి నందిని ఆధ్వర్యంలో మంగళవారం వరదయ్యపాలెంలో జరిగిన సామాన్యుడి శంఖారావం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో నీతి,నిజాయితీకి పెద్ద పీట వేసి రెండు రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన ఘనత ఒక్క ఆమ్ ఆద్మీ పార్టీకి మాత్రమే దక్కుతుందన్నారు. అలాంటి పార్టీ పరిపాలనను మన ఆంధ్ర రాష్ట్రంలోనూ తెప్పించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. భూకబ్జాలు,ప్రకృతి వనరుల దోపిడీలో నిమగ్నమైన నాయకులు ప్రజాసమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. సామాన్యులు, సారధులు కావడం ద్వారా మాత్రమే సమస్యల పరిష్కారం సాధ్యపడుతుందన్నారు. నియోజకవర్గం కన్వీనర్ నందిని మాట్లాడుతూ పేద,మధ్యతరగతి, మహిళల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. ప్రజలను సంఘటితంచేసి,సమస్యల పరిష్కారంపై దృష్టి పెడతానని అన్నారు. ఆప్ లో చేరాలని అన్ని వర్గాలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వరదయ్య పాలెం బస్టాండ్,గోవర్ధనపురంలో పార్టీ విధానాలపై అవగాహన కల్పిస్తూ,వాలంటరీ మ్యాపింగ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆప్ మండల కన్వీనర్ సందింటి శ్రీనివాసులురెడ్డి,పట్టణ నాయకులు షాజహాన్,పెమ్మినేటి భాస్కర్ రాయల్, మాచర్ల చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా ఘన ప్రారంభోత్సవం



**గుడిపల్లి, మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం గుడిపల్లి మండలంలో మంగళవారం నాడు ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుడిపల్లి పంచాయతీ మరియు ఓఎన్ కొత్తూరు పంచాయతీలో మండల ఎంఈఓ తాజ్ మజురు, మరియు ఎంపీడీవో లక్ష్మయ్య,స్పెషల్ ఆఫీసర్ హనుమంతయ్య, మండల ఎంపీపీ వరలక్ష్మి గోపి, సర్పంచులు చంద్రయన్, ఓఎన్ కొత్తూరు సర్పంచ్ దేవప్ప నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిషాత్మకంగా దేశంలోని ఏ రాష్ట్రం చేయని విధంగా యువతను ప్రోత్సహించాలని ఉద్దేశంతో క్రీడల్లో ఆంధ్ర రాష్ట్రం ముందుండాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని కాబట్టి రాష్ట్రంలోని యువత ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన రాష్ట్ర పేరుని క్రీడల్లో ముందు వరుసలో ఉంచాలని మన ప్రియతమ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశలను నెరవేర్చాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు గుడిపల్లి పంచాయతీ మరియు ఓఎన్ కొత్తూరు పంచాయతీలో క్రికెట్ ఆటను ప్రారంభించారు. క్రికెట్లో మంచి ప్రదర్శన చేసిన క్రీడాకారులను పంచాయతీ స్థాయిలో ఎంపిక చేసి మండల స్థాయి అదేవిధంగా నియోజకవర్గస్థాయి వరకు క్రీడాకారులను ఎంపిక విధానం ఉంటుందని సచివాలయ సిబ్బంది తెలిపారు. గుడిపల్లి పంచాయతీ సెక్రెటరీ రాజ సులోచన, సచివాలయ సిబ్బంది రాజేంద్ర, యశ్వంత్, మహేంద్ర, రాజ్యలక్ష్మి, పి.ఈ.టి.గణేష్ మండల యువత అధ్యక్షులు మురళి, ఆ పంచాయతీ సిబ్బంది రాజేంద్ర పలువురు పాల్గొన్నారు.

## ప్రజలను చైతన్యవంతులు చేయాలి : బిజెపి నాయకులు



**తిరుపతి కార్పొరేషన్, మేజర్న్యూస్:** కేంద్ర ప్రభుత్వంలోని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేసి ప్రజలను చైతన్యవంతులు చేయాలని, తద్వారా ప్రజలను బిజెపి వైపు ఆకర్షించడానికి కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం నగర పరిధిలోని ఉత్తర బిజెపి మండలం అధ్యక్షుడు పగడాల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తర మండల ఉపాధ్యక్షులు యోగానంద పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర పిలుపుమేరకు బూత్ కమిటీ నుంచి మండల స్థాయి వరకు పార్టీ జెండాను ఎగరవేలని కోరారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరికీ వివరించి చైతన్యవంతులుగా చేయాలన్నారు. తద్వారా రానున్న ఎన్నికల్లో ప్రజలను బిజెపి వైపు మలుచుకుని ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలుపు కోసం నిరంతరం కార్యకర్తలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి సూరి పాకం ముని సుబ్రహ్మణ్యం, జల్లి మధుసూదన్, టిడి వరప్రసాద్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొనగంటి భాస్కర్, బిజెపి జిల్లా సాంస్కృతిక నిర్వాహక కన్వీనర్ గుండాల గోపినాద్ రెడ్డి, రాజు, కిట్టు రాయల్, వెంకటేశ్వర్లు రెడ్డి, సుదర్శన్, నరసింహ యాదవ్ పాల్గొన్నారు.

## కార్వేటి గంగమ్మ ఆలయాలు ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మండలం రాజుల కండిగ గ్రామంలో వెలిసిన కార్వేటి గంగమ్మ మంగళవారం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు హెూమం నిర్వహించారు. ఆలయం వద్ద ప్రతి పౌర్ణమికి ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి పురుషోత్తం రాజు నడింపల్లి చిరంజీవి రాజు గంగమ్మ గుడిని ఏర్పాటు చేశారు.

## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎర్రము రాజు పల్లి సచివాలయంలో వికసిత్ సంకల్ప భారత్



**కార్వేటినగరం, మేజర్ న్యూస్ :**

కార్వేటినగరం మండలం ఎర్రమరాజు పల్లి గ్రామ సచివాలయం నందు ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి వివిధ పథకాలను గురించి తెలియజేయడమే కాకుండా, ఈ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల యొక్క అనుభవాలు మరియు అభిప్రాయాల గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం క్షేత్రస్థాయిలో విజయవంతం అవడమే కాకుండా, బిజెపి పార్టీ ప్రజలకు మరింత చేరువగా అయినది. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఈ పథకాల గురించి ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం తాము ఇస్తున్న పథకాలుగా చెప్పుకుంటూ తప్పు దోవ పట్టిస్తూ వచ్చింది. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అధికారికంగా తెలియజేయడం వల్ల భారతీయ జనతా పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం అవుతూ ఉన్నది అదేవిధంగా ఎక్కువమంది ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గు చూపిస్తున్నారు. ఈ కార్యక్రమమునకు భారతీయ జనతా పార్టీ తరపున రామిశెట్టి రాజశేఖర్, సాంబశివరెడ్డి జయ చంద్ర రాజు చంద్రశేఖర్ రాజు ఏలుమలై, కుంట్ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు ఎంపీడీవో మోహన్ మురళి, వైద్య, రెవిన్యూ, వ్యవసాయ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. వికసిత్ భారత్ సంబంధించిన వ్యాను రిపేరు ఆయన కారణంగా ఈ రోజు జరిగిన కార్యక్రమమునకు వ్యాన్ రాలేదు. దీనిపై తగు చర్యలు తీసుకొవాలని, తదుపరి కార్యక్రమంలో తప్పక వ్యాన్ వచ్చు విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.

## ఏకవీర సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్య అన్నదానం



**రామచంద్రాపురం, మేజర్ న్యూస్:** వడమాలపేట మండలంలోని అప్పలాయగుంటలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో స్వామివారి దర్శనం వచ్చే భక్తులకు దర్శనాంతరం ఆకలితో తిరిగి వెళ్ళకుండా సందుద్దేశంతో వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని సొంత నిధులతో నిరంతరం నిత్యాన్నదానం కార్యక్రమం శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు అందులో భాగంగా ఈరోజు మంగళవారం రోజున 400 మందికి అన్నదానం చేయడం జరిగిందని స్వామీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకవీర సేవ ఫౌండేషన్ సేవకులు భక్తులు స్వామీజీలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి డిపార్ట్మెంట్ పరీక్షలు : డి ఆర్ ఓ

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ డిపార్ట్మెంట్ పరీక్షలు ఈనెల 27 బుధవారం నుంచి జరుగునున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాలో ఏర్పాట్లు పూర్తీ చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ డి ఆర్ ఓ చాంబర్‌లో పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై డి ఆర్ ఓ ఎపిపి ఎస్ సి అసిస్టెంట్ సెక్రటరీ రాజగోపాల్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస రావుతో కలసి అధికారులకు పలు సూచనలు చేశారు. డి.ఆర్.ఓ మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జరిగే డిపార్ట్ మెంట్ పరీక్షలు 6 కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని, పరిక్షా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. అలాగే త్రాగునీరు సౌకర్యం, మెడికల్ క్యాంపు వంటివి



నిర్వహించాలని, ఆర్ టి సి రవాణా ఏర్పాట్లు చూడాలన్నారు. ఈ పరీక్షలు ఈ నెల 31, జనవరి 1న ఉండదని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ తోపాటు ఐ.డి. ప్రూఫ్ తీసుకురావాలని సూచించారు.

**పరీక్షా కేంద్రాలు.....**

నేటి నుంచి జరుగునున్న డిపార్ట్మెంట్ పరీక్షలుకు వివిధ ప్రాంతాల్లోని కేటాయించిన పరీక్షా కేంద్రాలు కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల, రామిరెడ్డిపల్లి ఇయాన్ డిజిటల్, పుత్తూరు కార్వేటినగరం రోడ్డు లోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల, రేణిగుంట రోడ్డులోని చదలవాడ రమణమ్మ ఇంజనీరింగ్ కళాశాల, వి కోట విద్యానగర్ లోని ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల లో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఈ సమీక్షలో పోలీస్, రెవెన్యూ, ఆర్ టి సి, విద్యుత్, మెడికల్ డిపార్ట్ మెంట్ అధికారులు, లైజన్ అధికారులు, సెంటర్ ఇంచార్జులు పాల్గొన్నారు.

## క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** క్రీడలు పట్ల విద్యార్థులు, యువకులు ఆసక్తిని పెంచుకోవాలని పెరుమాళ్ళపల్లి ఎంపీటీసీ సభ్యులు తోకల మురళి రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెరుమాళ్ళపల్లిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకార్యక్రమాన్ని నిర్వహించి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను గుర్తించి ఉన్నత స్థాయికి తీసుకురావడానికి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దీనిని గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, యువకులు వినియోగించుకుని తమ ప్రతిభను కనబరచాలని కోరారు. అదేవిధంగా మండలంలోని మాంబేడు సచివాలయంలో జడ్పిటిసి సభ్యులు చలం పాలెం సుకుమార్ ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలకార్యక్రమాన్ని ప్రారంభించి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు, క్రీడాకారులు, నాయకులు పాల్గొన్నారు

## పండుగ వాతావరణంను తలపించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం : ఎంపీపీ లతా బాలాజీ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :** పండుగ వాతావరణంలో ప్రారంభం అయిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం రాష్ట్ర వ్యాప్త భాగంలో కార్వేటి నగరం మండలంలో పండుగ వాతావరణం లో కొనసాగి ప్రజలకు కనువిందు కలిగింది.కార్వేటి నగరం సచివాలయం పరిధిలో జరిగిన లిఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమం ను ప్రారంభించిన ఎంపీపీ లతా బాలాజీ, మండల ప్రత్యేక అధికారి త్రిశూల్, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ ప్రారంభించారు. మండలంలో ఉన్న అన్ని సచివాలయాల్లో ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యువతరంకు విద్యతో పాటు క్రీడలు అవశ్యం అన్నారు.ఈ క్రీడా పోటీలు వల్ల గ్రామీణ యువతి యువకులు తమ ప్రతిభ చాటి,జాతీయ,అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యే అవకాశం ఉందన్నారు.మండలంలో అన్ని గ్రామ సచివాలయం పరిధిలో గురువారం ఉత్సాహం గా ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మోహన్ మురళి, తాసిల్దార్ రవికుమార్, ఈవోపీఆర్డి లక్ష్మీపతి , మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్, ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు ఈవో మణి, సెక్రెటరీ సచివాలయం సిబ్బంది మరియు కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్.బి.కెలో యూరియా పంపిణీ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలంలోని కోగిలేరు రైతు భరోసా కేంద్రంలో మంగళవారం సబ్సిడీ ధరలతో యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ గతంలో ఎరువులు విత్తనాలు కావలసి వస్తే రైతులు మండల కేంద్రానికి వెళ్లే వారిని



అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి సచివాలయానికి రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేసి సబ్సిడీ ధరలతో ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులో వచ్చేలా చర్యలు తీసుకున్నారన్నారు. రైతులందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీటీసీ పరందామ, పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్, సచివాలయ సెరికల్చర్ అధికారి నరేష్, నాయకులు శ్రీనివాసులు, వాలంటీర్లు వినోద్,లోకేష్ పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పారదర్శకంగా సిద్ధం చేస్తున్నాం

**: ఓటర్ నమోదు అధికారి హరిత**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ప్రజల సహకారంతో, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్ల సమన్వయంతో బూత్ లెవల్ ఆఫిసర్ల పరిశీలనతో ఓటర్ల తుది జాబితాను తప్పులు లేకుండా సిద్ధం చేస్తున్నామని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. నగరపాలక



సంస్థ కార్యాలయంలో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన జాతీయ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం కమిషనర్ హరిత ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓటర్ల తుది జాబితా జనవరి 5న వస్తుందని, ఇప్పటి వరకు అందిన ఫిర్యాదులు, ఆర్జీలను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరిగిందన్నారు. పదికి పైగా ఓటర్లు కలిగి ఒకే డోర్ నంబర్ పై వుండే 1500 డోర్ నంబర్లపై క్షుణ్ణంగా పరిశీలించి 8 సంఖ్యకు తీసుకురావడం జరిగిందని, వీటిని కూడా త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఓటర్లకు అవగాహన కోసం ఓటింగ్ సమయంలో వినియోగించే ఈవియంలను ప్రత్యేక వాహనం ద్వారా నగరంలో అవగాహన నిర్వహిస్తున్నామని, అదేవిధంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఈవియంలపై అవగాహన కార్యక్రమం జరుగుతున్నదని తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు.తిరుపతి అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, డిప్యూటీ తాహాసీల్దార్ జీవన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువత లోని ప్రతిభను వెలికి తీసేందుకే 'ఆడుదాం ఆంధ్ర'



**కుప్పం, మేజర్ న్యూస్:**

గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు సిఎం జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం–ఆంధ్ర పేరుతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ లు అన్నారు.మంగళవారం కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులు, యువత పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. యువతలోని ప్రతిభ, నైపుణ్యాలను వెలికి తీసి ప్రపంచానికి పరిచయం చేయడం కోసం వారిని అన్ని విధాల ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. నాడు–నేడు ద్వారా విద్యారంగంలో పెను మార్పులు తీసుకొచ్చారని, అదేవిధంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా క్రీడలకు పెద్దపీట వేయనున్నారని తెలిపారు.ఈ నెల 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు 47 రోజుల పాటు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు జరగనున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయం, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, టెన్నీకా యిట్, ఖోఖో వంటి ఐదు విభాగాల్లో క్రీడా పోటీలను నిర్వహించాలనీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా మించల తేజోవతి



**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా మించల తేజోవతిని మించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంట శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి గోపి చేతుల మీదుగా నూతనంగా ఎన్నికైన జిల్లా నాయకులకు తిరుపతిలోని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులుగా అబ్దుల్ మజీద్ పటేల్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మించల తేజవతి, జిల్లా లీగల్ సెల్ కోఆర్డినేటర్ గా అడ్వకేట్ రవి, జిల్లా ఓ బి సి సెల్ కోఆర్డినేటర్ గా శాంతి యాదవ్,జిల్లా సేవాదళ్ కన్వీనర్ ముని శోభ, జిల్లా ఎస్సీ కోఆర్డినేటర్ గా దుంపల నాగరాజ్, జిల్లా ఎస్టీ సెల్ బి చలపతి, జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ రాజేంద్ర నాయుడు నియమిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నాయుడుపేట పట్టణ అధ్యక్షులు నాగూర్, తిరుపతి ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు షేక్ జావేద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుల్లెట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా మహా చండీహోమం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో మంగళవారం మహా చండీహోమం వేడుకగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన యాగశాలలో అర్చకుల మంత్రోచ్ఛరణల నడుమ మహా చండీహోమం చేపట్టారు. ఉదయం 8.30 నుంచి ఆరంభమైన అమ్మవారి మహా చండీహోమం 11.45 గంటలకు చేపట్టిన పూర్ణాహుతితో ఘనంగా ముగిసింది. మహా చండీహోమంలో పాల్గొన్న భక్తులకు పసుపు, కుంకుమ, గాజులు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్, ఈవో కె. మమత, పాలక మండలి సభ్యులు టి.వెంకటేశ్వరరావు, పి.ధనశేఖర్, టి.భారతి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చాక్లెట్ తయారీలో వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో సునంద ప్రతిభ

**పుత్తూరు, మేజర్ న్యూస్**

పుత్తూరు పట్టణానికి చెందిన జి. సుబ్రమణ్యం రాజు (రిటైర్డ్ సీనియర్ మేనేజర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పుత్తూరు బ్రాంచ్) కుమార్తె జి. సునంద చాక్లెట్ తయారీకి సంబంధించి వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో 22 డిసెంబర్ 2023న పాల్గొన్నారు. అమ్మమ్మ ఒడి( పేస్ బుక్ గ్రూప్ ఆన్లైన్ )నిర్వహించిన 76 మంది పాల్గొని 7003 చాక్లెట్‌లను తయారు చేశారు. ఇది ఆమె పాల్గొన్న 2వ ప్రపంచ రికార్డు, దీనికి ముందు ఆమె మహిళా మనో వికాస్ సంస్థ నిర్వహించిన 250 మంది సభ్యులతో ది లార్జెస్ట్ డిస్ప్లే ఆఫ్ క్రోచెట్ పోన్స్ లో 2719 పౌన్స్‌లు చేయడంలో ఆమె పాల్గొన్నారు.

## డాక్టర్ నరసింహకు సీనియర్ సైంటిస్ట్ అవార్డు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, వైరాలజీ విభాగం అధ్యాపకులు డాక్టర్ జి.నరసింహ సీనియర్ సైంటిస్ట్ అవార్డు 2023 బంగారు పతకాన్ని అందుకున్నారు. సోమవారం విజయవాడలో జరిగిన సదస్సులో అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మసీ వారి నుంచి ఈ అవార్డును అందుకున్నారు. డాక్టర్ నరసింహ 120 కంటే ఎక్కువ పరిశోధనా పత్రాలు, పుస్తకాలు, పుస్తక అధ్యాయాలను పీర్ రివ్యూడ్ జర్నల్స్, బుక్స్‌లో ప్రచురించారు. ఇందుకు గాను డైరెక్టర్ సెంటర్ ఫర్ సెల్యులేస్ అండ్ మాలిక్యులర్ బయోలాజికల్ సిసిఎంబి, విజయవాడలోని ఎబిఎపి కాన్ఫరెన్స్ నిర్వాహకుల నుంచి సీనియర్ సైంటిస్ట్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం విసీ చాంబర్లో అవార్డు ను ఎస్వీయూ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య సుందరవల్లి, రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, డీన్ డెవలప్‌మెంట్ ప్రొఫెసర్ అప్పారావు, ప్రొఫెసర్ సుమకిరణ్ ,డైరెక్టర్ ప్రొఫెసర్ మల్లికార్జున రావు, డాక్టర్ ప్రయాగడాక్టర్ జి.నరసింహ కు అభినందనలు తెలిపారు.

## క్రీడాకారులకు దేహదారుడెంతోపాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందింప చేస్తుంది

**పలమనేరు మేజర్ న్యూస్**



ఆంధ్రాలో ఆడదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా క్రీడాకారులకు దేహదారుడెంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందింప జేస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ జి చాముండేశ్వరి సుధాకర్ పేర్కొన్నారు. పలమనేరు మున్సిపల్ పరిధిలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో బుధవారం "ఆడుదాం ఆంధ్ర", ఆట–పోటీలను పలమనేరు పురపాలక సంఘము చైర్ పర్సన్ జి చాముండేశ్వరి సుధాకర్ అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చాముండేశ్వరి సుధాకర్ మాట్లాడుతూ ఈ రోజు పలమనేరు పురపాలకసంఘము పరిధిలో మొత్తము క్రికెట్ నందు 32 టీమ్స్ పాల్గొనడం జరిగిందన్నారు. ఈ ఆట పోటీలను క్రీడా స్ఫూర్తితో అందరూ ఆనందంగా ఆడుకోవాలన్నారు.ఈ క్రీడల ద్వారా గ్రామస్థాయిలోని క్రీడాకారులకు జిల్లా రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లడానికి ఇదొక మంచి అవకాశం అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ జి.సుధాకర్,18వ వార్డు కౌన్సిలర్,.హైదర్ వల్లి , నాగరాజు ,13వ వార్డు కౌన్సిలర్ 17వ వార్డు కౌన్సిలర్, శ్రీ మహమ్మద్ నియాజ్ ,4వ వార్డు కౌన్సిలర్, శ్రీ .కిరణ్ కుమార్ , 3వ వార్డు కౌన్సిలర్, మరియు మునిసిపల్ కమీషనర్ , మునిసిపల్ అసిస్టెంట్ ఇంజర్,మునిసిపల్ మేనేజర్, మరియు వార్డు సచివాలయం సిబ్బంది వాలంటీర్లతో ఘనంగా "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## శాంతిపురం లో చంద్రబాబు పర్యటన ప్రదేశాలను పరిశీలించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**శాంతిపురం మేజర్ న్యూస్**



టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా 29వ తేదీన శాంతిపురం లో బహిరంగ సభను నిర్వహించనున్నారు, ఇందులో భాగంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, పి ఎస్ మునిరత్నం మీటింగ్ నిర్వహించే ప్రదేశాలను పరిశీలించి కార్యక్రమ నిర్వహణకు చేపట్టవలసిన పనులను మండల టిడిపి నేతలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల జనార్దన్ రెడ్డి విశ్వనాథ్ నాయుడు, కార్యదర్శి నాగరాజు, ఉదయ్ కుమార్, ఆర్ ఎస్ మని, రమేష్,బాలకృష్ణ, మరియు పలువురు మండల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## 3 రోజులు చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి.

**- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్.**

**కుప్పం,మేజర్ న్యూస్:**



తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గ మూడు రోజుల పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఇంఛార్జి పీ.ఎస్.మునిరత్నంలు కోరారు. కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 28, 29, 30 వ తేదీలలో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. అధినేత పర్యటనను టీడీపీ శ్రేణులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కంచర్ల శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజుకుమార్, కాణిపాకం వెంకటేష్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో మిగిలింది.. కష్టాలు, కన్నీళ్లే...

## - గంజాయికి బానిసలవుతున్న యువత...

## - ఇందిరమ్మ కాలనీలో సమస్యలు తిష్ట...

## - చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నానిని గెలిపించండి

## - మహిళ నేత పులివర్తి సుధా రెడ్డి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

వైసీపీ పాలనలో ప్రజలకు మిగిలింది కష్టాలు, కన్నీళ్లే' నని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. మంగళవారం లి"మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి పంచాయితీ, ఇందిరమ్మ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు.

**గంజాయికి బానిసలవుతున్న యువత...**

వైసీపీ ప్రభుత్వంలో చంద్రగిరి యువతను గంజాయి, మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుస్తున్నారని మండిపడ్డారు. చంద్రగిరిలో గంజాయి మత్తులో జరుగుతున్న అరాచకాలు అందరికి తెలుసునని, ఒక్క టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే యువత భవిష్యత్తు గ్యారంటీ ఉంటుందన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తానన్న బూటకపు హామీతో గద్దెనెక్కి అన్ని వర్గాలను మోసం చేశారని ఆరోపించారు. చంద్రబాబు హయాంలో అభివృద్ధి పథంలో నడుస్తున్న రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం దౌర్భాగ్య పరిస్థితుల్లోకి నెట్టేసారని విమర్శించారు. ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలసవెళ్ళే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. పెరిగిన ధరలతో ప్రజలును కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఇందిరమ్మ కాలనీలో సమస్యలు తిష్ట...**

ఇందిరమ్మ కాలనీలో సమస్యలు తిష్ట వేశాయని ఆమె ఆరోపించారు. వీధి దీపాలు, కాలువలు, తాగునీరు లేక ఇక్కడి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చంద్రగిరికి దూరంగా ఇందిరమ్మ కాలనీ ఉండడంతో తరచూ దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. గుర్తు తెలియని వ్యక్తులు సంచారం ఎక్కువైందని చెప్పారు. పోలీస్ పెట్రోలింగ్ తరచూ నిర్వహిస్తే అరాచకాలు అరికట్టవచ్చని స్థానికులు తెలిపారు. స్పందించిన పులివర్తి సుధారెడ్డి మరో మూడు నెలల్లో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## గుడిపాల పోలీస్ స్టేషన్ నందు వాహనాల వేలం.

**గుడిపాల మేజర్ న్యూస్**

గుడిపాల మండల కేంద్రంలో గుడిపాల పోలీస్ స్టేషన్ నందు వివిధ రకాల కేసులలో పట్టుబడ్డ వాహనాలను రవాణా శాఖ మరియు ఎక్సేంజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాలు వేలం వేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. రేపు ఉదయం 10 గంటలకు వేలంపాట ద్వారా వాహనాలను సొంతం చేసుకోవచ్చని ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు

## ఖాళీ కంచాలతో గెరిటలతోటు ఐసిడిఎస్ ఆఫీసు నందు మ్రోగించినఅంగన్వాడీలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:**



పలమనేరు మండలంలో ఐసిడిఎస్ ఆఫీసు నందు26 తేదీ మంగళవారము ఐసిడి ఆఫీసు నందు అంగన్వాడీలు 15 రోజులు కూడా నిరసన తెలిపారు ఈ నిరసనకి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర బిల్డింగ్ వర్కర్ నాయకుడు వి ఆర్ జ్యోతి లు మాట్లాడుతూ...వైయస్సార్ ప్రభుత్వం 2019 న పాదయాత్రలో ఇచ్చిన మాట తెలంగాణ కంటే అదనపుగా జీతం ఇస్తామని చెప్పిన మాట ఏమిటి అంగన్వాడీలు నాలుగున్నర సంవత్సరం నుండి మన ముఖ్యమంత్రి వర్యులు మన అంగనవాడిని సమస్యలు తీరుస్తారని వారు ఓపిగ్గా ఉన్నారు డిమాండ్ పరిష్కరించాలని 25 రోజులు ముందే ముఖ్యమంత్రికి వారు స్పందన లేకుండా పోవడం వలన సమ్మెకు దిగాల్సి వచ్చింది. ఆ తరువాత ఎనిమిదో తేదీన సమ్మె చేస్తామని చెప్పి మరల 11వ తేదీకి చర్చలకు పిలిపించి సమస్య పరిష్కరించలేదు అందుకే అంగన్వాడీలు ఈరోజు 15 రోజులైనా సరే సమస్య పరిష్కరించే వరకు పోరాడుతున్నారని మీకు పూర్తిగా మద్దతు ఇస్తామని వారు తెలిపారు దీనికి ఈ సమ్మెకు అన్ని సంఘాలతో కలిపి మరో ఉద్యమం చేస్తామని వారు పిలుపునిచ్చారు.

## తెలుగు యువత రాష్ట్ర నేత రవి నాయుడు పై మరో కేసు నమోదు

**- 41 నోటీసు ఇచ్చిన గూడూరు పోలీస్‌లు**

**తిరుపతి, మేజర్ న్యూస్:**



గూడూరు సమీపములోని నేషనల్ హైవే రోడ్డు ను దిగ్బంధించారంటూ గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కావడంతో బుధవారం 41 సిఆర్పి నోటీసు ఇంటి వద్దకు వచ్చి తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు కు పోలీస్ సిబ్బంది అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు మాట్లాడుతూ ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి ప్రజాస్వామ్యంలో పోరాటం ప్రతిపక్షాల హక్కు ప్రతిపక్షాలను అణగదొక్కాలని చూస్తే చరిత్రలో ఏ ప్రభుత్వం మనుగడ సాగించినట్లు లేదు అని ఈ జగన్ ను గద్దె దించేంతవరకు మా పోరాటం కొనసాగుతూ ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# డాక్టర్ నరసింహకు సీనియర్ సైంటిస్ట్ అవార్డు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, వైరాలజీ విభాగం అధ్యాపకులు డాక్టర్ జి.నరసింహ సీనియర్ సైంటిస్ట్ అవార్డు 2023 బంగారు పతకాన్ని అందుకున్నారు. సోమవారం విజయవాడలో జరిగిన సదస్సులో అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మసీ వారి నుంచి ఈ అవార్డును అందుకున్నారు. డాక్టర్ నరసింహ 120 కంటే ఎక్కువ పరిశోధనా పత్రాలు, పుస్తకాలు, పుస్తక అధ్యాయాలను పీర్ రివ్యూడ్ జర్నల్స్, బుక్స్‌లో ప్రచురించారు. ఇందుకు గాను డైరెక్టర్ సెంటర్ ఫర్ సెల్యులేస్ అండ్ మాలిక్యులర్ బయోలాజికల్ సిసిఎంబి, విజయవాడలోని ఎబిఎపి కాన్ఫరెన్స్ నిర్వాహకుల నుంచి సీనియర్ సైంటిస్ట్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం విసీ చాంబర్లో అవార్డు నువిస్వీయూ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య సుందరవల్లి, రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, డీన్ డెవలప్‌మెంట్ ప్రొఫెసర్ అప్పారావు, ప్రొఫెసర్ సుమకిరణ్ ,డైరెక్టర్ ప్రొఫెసర్ మల్లికార్జున రావు, డాక్టర్ ప్రయాగ
డాక్టర్ జి.నరసింహ కు అభినందనలు తెలిపారు.

### సాయిబాబా మందిరములో ప్రత్యేక పూజలో పాల్గొన్న దుర్గమ్మ



**కుప్పం, మేజర్ న్యూస్:**

కుప్పం పట్టణంలో హెచ్.పి రోడ్డు నందు నెలకొని యున్న సాయిబాబా మందిరము నందు శ్రీ..గురుదేవ దత్తాత్రేయ జయంతి సందర్భముగా స్వామివారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్సీ సతీమణి దుర్గమ్మ నిర్వహించడం జరిగింది.

నీటి వనరులను సంరక్షించి భావితరాలకు అందించటానికి

## భాగస్వాములు కండి-కిలారి సురేంద్రన్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

భగవంతుడు మానవాళికి అందించిన సహజ వనరుల్లో ఒకటైన నీటి నిల్వల ప్రదేశాలైన వాగులు వంకలు గుంటలు చెరువులు కాలువలు ను సంరక్షించుకోవడానికి ప్రజలంతా భాగస్వాములు కావాలని సామాజిక సేవ తత్పరుడు కిలారి సురేంద్రన్ పిలుపునిచ్చారు. పకృతి ప్రసాదించిన జల వనరులను పరిరక్షించుకొని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. కురిసిన ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టుకొని తద్వారా భూమిలో నీటి శాతం పెంపొందించడానికి ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయి. ప్రతి పౌరుడు వర్షపు నీటి బొట్టును ని ల్వ ఉంచి నీటిని పొదుపుగా వాడుకొని జల వనరులైన వాగులు వంకలు గుంటలు చెరువులు కాలువలను పరిరక్షించుకుంటే అందులో నీటి నిల్వలు పెరిగి చుట్టుపక్కల రైతుల భూముల్లో నీటి శాతం పెరుగుతాయి అన్నది వాస్తవ కథనం. అయితే ప్రస్తుత సమాజం వాటిని విస్మరించి స్వలాభేపేక్షతో యదేచ్ఛగా సహజ వనరులైన నీటి నిల్వలు ఉండే ప్రాంతాలను కబ్జా చేస్తూ ఉండటంతో అవి కనుమరుగైపోతున్నాయి. దీనికి తోడు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు భారీగా పంట పొలాలను కొనుగోలు చేసి వాటి చుట్టుపక్కల ఉంటున్న ప్రభుత్వ భూములను వాగులు వంకలను పూడ్చి వాటిని కనుమరుగు చేసి తమ వెంచర్లో కలుపుకొని భారీగా లాభాలు ఆర్జిస్తూ భావితరాల బవిష్యత్తును విస్మరిస్తుండటం శోచనీయం. కంచే చేను మేస్తే... చందాన వాటిని కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులు కొందరు మామూళ్ల మత్తులో జోగుతూ వారి బాధ్యతలు విస్మరిస్తూ తమ తమ వారసులకు భారీగా ఆస్తులు కూడ పెట్టే పనిలో నిమగ్నమవుతున్నారని ప్రజా ఆగ్రహానికి గురవుతున్నారు. మరోపక్క రాజకీయ నేతల ధన దాహానికి పట్టణం పల్లె ప్రాంతాలనే తేడా లేకుండా నీటి వనరులు నిల్వ ఉండే ప్రాంతాలైన చెరువులు కుంటలు కాలువలు ఎక్కడ కనిపిస్తే అక్కడ పాగా వేసి తమ అధికార బలంతో ప్రభుత్వ అధికారులను లొంగ దీసుకుని వాటిని కబళిస్తూ ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారు. మిగిలిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో నీటి నిల్వ కోసం ప్రత ప్రస్తుతం ఇలాంటి చర్యలు కనుమరుగవటంతో భావితరాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగానే మిగిలే అవకాశం ఉంది. దోచుకున్న వాళ్లకు దోచుకున్నంత అన్న చందాన ఒక్క రియల్ వ్యాపారస్తులే కాకుండా రైతులు సైతం వారి పొలం పక్క ఉంటున్న చెరువులు కుంటలు వాగులు వంకలు ఆక్రమిస్తుండం జనాభా పెరిగే కొద్దీ నివాస స్థలాలను కొనుగోలు చేయలేని ప్రజలు సైతం అవగాహన లోపంతో వాటిని ఆక్రమించుకొని ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారు.

# క్రికెట్ వాలీబాల్ ఆటను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

**బంగారుపాలెం మేజర్ న్యూస్ డిసెంబర్ 26.**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా యువతలో స్ఫూర్తి రావడం కోసం ఆడదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆలోచన మేరకు ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు ఎమ్మెస్ బాబు తెలిపారు. అలాగే ఏపీ నుండి తెలంగాణ విడిపోయిన తరుణంలో యువత ఆటలలో మంచి నైపుణ్యం తీసుకొచ్చి ఇతర రాష్ట్రాలలో ఆడే ఆటలలో ఏపీ ముందంజలో ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ కార్యాచరణ చేపట్టినట్లు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా యువత ఇలాంటి కార్యక్రమాల పట్ల మంచి అవగాహనతో శారీరక నైపుణ్యంతో ముందంజలో ఉండాలని మరిన్ని ఆటలు ఆడి ఏపీకి మంచి పథకాలను తీసుకురావాలని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు మీడియా ముందు తెలిపారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ ఎంబి కుమార్ రాజా, చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్,ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, మండల మార్కెట్



కమిటీ చైర్మన్ నారే సోమశేఖర్, వైస్ చైర్మన్ సర్దార్,సింగిల్ విండో అధ్యక్షులు దత్తాత్రేయ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి మహేంద్ర, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు బంగారుపాళ్యం మాజీ సర్పంచ్ ఎంబి కృష్ణమూర్తి,వైస్ సర్పంచ్ఆర్. కామరాజు, వైస్ సర్పంచ్ కుమార్ స్వామి సోషల్ మీడియా రెడ్డప్ప చిత్తూరు జిల్లా ఎస్సీ సెల్ సుబ్రహ్మణ్యం, రఘుపతి రాజు, శేఖర్, ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి, ఇతర మండల వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల క్రీడలను ప్రోత్సహించండి

**పెనుమూరు... మేజర్ న్యూస్..**

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పాఠశాలలో నేడు ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను మండల ప్రజా ప్రతినిధులు అధికారులు వేడుకగా క్రీడలను ప్రారంభించారు. పెనుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టినటువంటి మహోన్నతమైన కార్యక్రమం ఆడుదాం క్రీడల్లో ప్రతి ఒక్క యువత పాల్గొని వారి యొక్క సత్తాని చాటి ఈ రాష్ట్రానికి ఈ దేశానికి మంచి పేరు తేవాలని వారు ఆకాంక్షించారు. ప్రతి ఒక్క పేద ధనిక కుటుంబాల మధ్యతరగతి పిల్లలు కూడా వారిలో ఉన్న ఒక్క క్రీడలో ప్రతిభను చాటుకోవాలని, మహోన్నతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జగన్మోహన్ రెడ్డికి అహర్నిశలు రుణపడి ఉంటామని ఆటలో పాల్గొన్న ప్రతి ఒక్క యువత ప్రశంసల వర్షం కురిపించారు .ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి , తహసిల్దార్ కళావతి, వైకాపా మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి సభ్యుడు దొరస్వామి యాదవ్, సింగల్ విండో అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, ఎంఈఓ 1 రంగనాథరెడ్డి, మండల శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండలం లో ప్రారంభమైన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు

**శాంతిపురం మేజర్ న్యూస్**

క్రీడల పోటీలలో యువతను భాగస్వామ్యం చేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ యొక్క ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. మండలంలోని పలు సచివాలయాల పరిధిలో ఆటలు ఆడటానికి నమోదు చేసుకున్న వారికి మంగళవారం క్రీడా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సచివాలయ పరిధిలో ముఖ్య నాయకులు మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి, జడ్పిటిసి శ్రీనివాసులు వైస్ ఎంపీపీలు పట్టాభి సరస్వతి రమేష్ స్టేట్ డైరెక్టర్లు సుబ్బరాజులు సుకుమార్ చెంగప్ప జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు భద్రప్ప, కో ఆప్షన్ నిసార్,మండల కన్వీనర్ దండపాని, ఎంపీడీవో హేమమాలిని, పలువురు పంచాయతీల సర్పంచులు, ఏ విజయరామ్ జగదీష్ వెంకట్రాంరెడ్డి రేణుక ఎంపిటీసీలు రవికుమార్ చలపతి బి.ఎన్. వెంకటేశు రాజప్ప నాయకులు మురళీమోహన్ రెడ్డి జగదీష్ పంచాయతీ కార్యదర్శులు సుబ్రహ్మణ్యం నరేష్ సుబ్రహ్మణ్యం రెడ్డి వనిత హరీష్ మండల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# కాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు వెండి గిన్నె బహుకరణ - దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థాననకు నాయుడుపేట వాస్తవ్యులు రాఘవేంద్ర గ్రూప్స్ అధినేత కే సురేష్ అన్నదమ్ములు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానంనకు సుమారు 50 వేల రూపాయలు విలువ చేసే వెండి గిన్నె అందజేశారు. అనంతరం దాత కుటుంబ సభ్యులకు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్ర మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ నాయుడుపేట చెందిన శ్రీ రాఘవేంద్ర గ్రూప్స్అధినేత కే సురేష్ వాళ్ళ అన్నదమ్ములు కలిసి దేవస్థానం స్వామి అమ్మవార్లు అభిషేకంకి వెండి గిన్నె అందజేశారు. శ్రీ రాఘవేంద్ర గ్రూప్స్ అధినేతకు తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర యొక్క చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ దేవస్థానంనకు వెండి సామాగ్రి విరాళం ఇస్తున్న దాతలు

సూర్య
బుధవారం
27 డిసెంబర్ 2023

## పేదల ఆశాజ్యోతి వంగవీటి రంగా

: ఆర్కాట్ కృష్ణ ప్రసాద్



వృద్ధులకు బిస్కెట్లను వితరణ చేస్తున్న ఆర్కాట్ కృష్ణ ప్రసాద్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
సాయం కోరు వచ్చే పేద ప్రజల ఆశాజ్యోతి గా వంగవీటి రంగా నిలిచారని, వారికోసం తన ప్రాణాలను కూడా సైతం లెక్కచేయకుండా పోరాడిన గొప్ప వ్యక్తి రంగా అని ఉమ్మడి చిత్తూరు జిల్లా రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ కొనియాడారు. రాధారంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు వంగవీటి నరేంద్ర ఆదేశాల మేరకు మంగళవారం భవాని నగర్ లోని ఆదరణ వృధాశ్రమంలో వంగవీటి రంగా 35వ వర్ధంతిని జిల్లా అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి రంగా చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆదరణ వృధాశ్రమంలోని అనాథ వృద్ధులకు నెలసరిపడ బిస్కెట్ పాకెట్స్ ను వితరణ చేశారు. ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా పేదల ప్రజల ఇళ్ల స్థలకోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. అయన మరణించి 35 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇప్పటికి జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.జగన్నాధం, బాసికర్ల రఘు, డా. కరుణానిధి, విశ్రాంత పోలీస్ అధికారి కృష్ణయ్య, అంజిబాబు, రామారావు, చిట్టిబాబు, పార్ధసారధి, వృద్ధాశ్రమం నిర్వాహుకురాలు వసంతమ్మ పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**

కార్వేటి నగరం వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద రాహుకాలం పూజలు దీపారాధన కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో కార్గిల్ యుద్ధ సైనికుడు

**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల శ్రీవారిని ఇవాళ ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో కార్గిల్ యుద్ధంలో పాల్గొని తన రోండు కాలు పోగోటుకున్న నాయక్ దీప్ చంద్ 1889 మిసైల్ రెజిమెంట్ యూనిట్ శ్రీవారి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం వీరికి ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కాళీ ప్లేట్లు, గరిటెలతో శబ్దం చేస్తూ వినూత్న నిరసన

**- 15వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె**

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కారంలో నిర్లక్ష్యం వహించడంతో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 15 రోజుకు చేరింది. మంగళవారం కార్వేటినగరం ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీలు ఖాళీ ప్లేట్లు గరిటలతో శబ్దం చేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ఎందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నదని ప్రశ్నించారు. ఈరోజు నుంచి సమ్మె ఉధృత రూపం దాల్చుతుందని గతంలోనే హెచ్చరించినా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగమొండి లాగా వ్యవహరిస్తుంటే అంతకంటే రెట్టింపు స్థాయిలో అంగన్వాడీలు పోరాటం చేయడంతో వారి పోరాటానికి రోజురోజు మద్దతు పెరుగుతున్నది. దీంతో గతంలో జరిపిన చర్చలు సందర్భంగా వేతనాలు, గ్రాట్యూటీ పెంచబోమని ఇంకా చర్చలు కూడా జరిపేది లేదని గంభీరంగా కూర్చున్న ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె ఉధృతం



చూసి ఈరోజు మళ్లీ చర్చిలకు ఆహ్వానించడం స్వాగతిస్తున్నాం. అయితే ఈ దపా చర్చలోనైనా మొండిగా వ్యవహరించకుండా న్యాయమైన సమస్య, మీరు హామీ ఇచ్చిన సమస్య ను వెంటనే పరిష్కారం చేసే దిశగా చర్చలలో ప్రకటించాలని ఆయన తెలిపారు. చర్చలు పేరుతో దాటవేస్తూ వస్తే ప్రజా ఉద్యమంగా దాల్చుతుందని హెచ్చరించారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. చర్చలు సఫలం కాకపోతే రేపు ప్రజాప్రతినిధులకు సామూహిక వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని, 28 నుండి 31 వరకు రిలే దీక్షలు కొనసాగుతాయని జనవరి 3న కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ నాయకులు మమత, యువరాణి హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు రాధా లతోపాటు అంగన్వాడీలు పాల్గొన్నారు.

అంగనవాడి సమ్మెకు సంఘమిత్రాలు మద్దతు అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా ఏపీ వెలుగు యానిమేటర్స్ ఉద్యోగులు సంఘం ఆధ్వర్యంలో ఎస్ ఆర్ పురం, వెదురుకుప్పం, కార్వేటి నగర్ మండలాల సంఘమిత్ర లందరూ శిబిరం వద్దకు వచ్చి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకులు శ్రీధర్, శేషాద్రిలు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లు నడపాలని ప్రభుత్వం, అధికారులు మా దగ్గర ఒత్తిడి తీసుకొస్తే మేము అంగన్వాడీల పోరాటానికి మద్దతు ఇస్తున్నామని ఆ పని చేయబోమని స్పష్టంగా చెప్పడంతో వెనుతిరిగారు .కానీ స్కీం వర్కర్లు సమస్యలన్నీ ఒకటేనని అందరూ ఐక్యంగా కలిసి పోరాడుదాం అని పిలుపునిచ్చారు. మీ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు. వీరికి అంగన్వాడీలు అభినందనలు తెలిపారు.

# శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో అంబికా కృష్ణ, తెలంగాణ ఎమ్మెల్యే యశస్విని , దేవినేని అవినాష్, చిత్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు, యాక్టర్ నీలిమ రాణి వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం వీరికి ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.









## శ్రీ భగవద్గీత, స్థానిక ఆలయాల క్యాలెండర్లు, గోవింద కోటి పుస్తకాలు ఆవిష్కరించిన టీటీడీ చైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్:**

శ్రీ భగవద్గీత, స్థానిక ఆలయాల క్యాలెండర్లు, గోవింద కోటి పుస్తకాలను టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డితో కలిసి ఆవిష్కరించారం. తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం టీటీడీ బోర్డు మీటింగ్ అనంతరం మీడియా సమావేశంలో ఈ కార్యక్రమం జరిగింది. సనాతన ధర్మం పట్ల, మానవీయ, నైతిక విలువల పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించేందుకు సరళమైన భాషలో సులభంగా అర్థమయ్యేలా 20 పేజీలతో కూడిన భగవద్గీతను లక్ష పుస్తకాలను టీటీడీ ముద్రించింది. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో తెలుగు, ఇంగ్లీష్, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో 20 వేల పుస్తకాల వంతున ముద్రించిన భగవద్గీతను ఆయా రాష్ట్రాల్లో విద్యార్థులకు ఉచితంగా అందివ్వనున్నారు. టీటీడీ స్థానిక ఆలయాలైన అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి, నారాయణవనం కల్యాణ వేంకటేశ్వరస్వామి, నాగలాపురం వేద నారాయణస్వామి, కార్వేటినగరం వేణుగోపాలస్వామి, ఒంటిమిట్ట కోదండరామస్వామివారి మూలమూర్తులు, ఉత్సవమూర్తులతో కూడిన 13 వేల క్యాలెండర్లను టీటీడీ అత్యద్భుతంగా రూపొందించి మొదటి సారిగా ముద్రించింది. ఇందులో మూలమూర్తితో కూడిన క్యాలెండర్లు 20 ఉత్సవర్ల క్యాలెండర్ 15లతో టీటీడీ భక్తులకు అందుబాటులో ఉంచింది. యువతలో హైందవ సనాతన ధర్మ వ్యాప్తి కోసం 25 ఏళ్ల లోపు వారికి రామ కోటి తరహాలో గోవింద కోటి పుస్తకాలను టీటీడీ అందుబాటులో ఉంచింది. 200 పేజీలు గల గోవింద కోటి పుస్తకం ధర రూ.111గా నిర్ణయించింది. ఒక్కో పుస్తకంలో 39,600 వంతున, 26 పుస్తకాలలో 10 లక్షలా 1,116 సార్లు గోవిందనామాలు వ్రాసిన వారికి శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రేక్ దర్శనం కల్పిస్తారు. అదేవిధంగా 253 గోవింద కోటి పుస్తకాలలో కోటి సార్లు వ్రాసిన 25 ఏళ్ల లోపు వారికి వారి కుటుంబ సభ్యులు ఐదు మందితో కలిసి ఒకసారి తిరుమల శ్రీవారి బ్రేక్ దర్శనం, వసతి కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో పలువురు బోర్డు సభ్యులు, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం,
రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా
దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి
ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత
హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత
సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు
విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు,
నారాయణవనం, కెవిబి పురం

## బోయకొండ దేవస్థానంలో చండీ హెూమం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**

రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన దేవస్థానం నందు పౌర్ణమి సందర్భంగా మంగళవారం చండీ హెూమం నిర్వహించారు భక్తి శ్రద్ధలతో కార్యక్రమం నిర్వహించారు అమ్మవారికి ప్రత్యేకం చేసి పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌడేపల్లి జెడ్పిటిసి దామోదర్ రాజు బోయకొండ పాలకమండలి చైర్మన్ నాగరాజు రెడ్డి కమిటీ సభ్యులు ,దిగువపల్లి సర్పంచ్ ఎంపీడీవో సుధాకర్ తాహాశిల్దార్ మాధవరాజు ఎంపీపీ గాజుల రామ్మూర్తి వైకాపా నాయకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా..
## రాష్ట్ర స్థాయి అతిపెద్ద క్రీడా టోర్నమెంట్ మండల స్థాయిలో ప్రారంభం

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:**



వరదయ్యపాలెం మండలం,జడ్పీ హైస్కూల్ గోవర్ధనపురం ఆవరణలో, సర్పంచ్ జ్యోతి,వైస్ ఎంపీపీ బొప్పన పద్మావతి,ఇంచార్జి ఎంపీడీఓ అనసూయ,మండల తహాశీల్దార్ గౌరీ శంకర్ రావు,జడ్పీటీసీ వెంకటేశ్వర్లు,మండల నాయకులచే జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమంను ఆరంబించారు.క్రీడాభివృద్ధి,క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో ప్రతిష్టాత్మక కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే.'ఆడుదాం ఆంధ్రా' రాష్ట్ర వ్యాప్త క్రీడా టోర్నమెంట్ల బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వరదయ్యపాలెం ఎంపీపీ పద్మప్రియ భర్త దామోదర్ రెడ్డి, వైసీపీ పార్టీ మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ,దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఆడుదాం ఆంధ్రా వంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టలేదన్నారు.ఆడుదాం ఆంధ్రా యువతకు మంచి అవకాశం అని చెప్పారు.టోర్నమెంట్‌లో 12 కోట్ల రూపాయల ప్రైజ్ మనీ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.100 కోట్ల బడ్జెట్‌తో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు అని తెలిపారు.టోర్నమెంట్ లో పాల్గొనేందుకు రాష్ట్ర మొత్తం 72 గంటల్లో 5 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు.ఇంతమంచి అవకాశం మళ్లీ వస్తుందో లేదో..ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆడ పిల్లలు కూడా ఉత్సాహంగా పాల్గొనాలని వైస్ ఎంపిపి బోప్పన పద్మావతి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వరదయ్యపాలెం జేసీఎస్ కన్వీనర్,కే వెంకటయ్య(చిన్నా)యువత క్రీడల్లో ధ్యాస పెడితే చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉంటారని తెలిపారు.క్రీడకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి,సీఎం వైఎస్ జగన్ ఏపీలో ఒక ట్రెండ్‌ను సృష్టించారన్నారు.ఈ సందర్భంగా పీడి కుమార్,ముద్దుకృష్ణ, మునస్వామిలు,రాష్ట్ర మైనారిటీ సభ్యుడు అబ్దుల్,కో ఆప్షన్ సభ్యులు సిద్ధిక్,మాట్లాడుతూ ఆడదాం ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరదయ్యపాలెం తహాశీల్దార్ గౌరీశంకర్ రావును,క్రీడా మైదానంకు స్థలం కేటాయించాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా తహసిల్దార్ గౌరీ శంకర్రావు మాట్లాడుతూ,మీరందరూ కలిసి అర్జీ రూపంలో నాకిస్తే నేను వెంటనే స్థలాలు ఎంక్వయిరీ చేసి కలెక్టర్ గారికి పంపించి క్రీడా మైదానానికి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు.అంతేగాక మైనారిటీ రాష్ట్ర సభ్యుడు అబ్దుల్ మిత్రుడు మునిరాజా ఆటగాళ్లకు కు వితరణగా టీ షర్టు ఇవ్వడం జరిగింది.అందుకు ఇందిరానగర్ టీమ్ తరపున అతనికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కన్వీనర్ వినోద్ యాదవ్,స్థానిక సర్పంచ్ వీరబద్రయ్య,వేణు,వీఆర్వోలు,నాగేంద్ర,హనీఫ్,పాఠశాల ఆఫీసియో మెంబెర్ గుత్తి త్యాగరాజు,ఉపాధ్యాయులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటి వనరులను సంరక్షించి భావితరాలకు అందించటానికి భాగస్వాములు కండి-కిలారి సురేంద్రన్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**



భగవంతుడు మానవాళికి అందించిన సహజ వనరుల్లో ఒకటైన నీటి నిల్వల ప్రదేశాలైన వాగులు వంకలు గుంటలు చెరువులు కాలువలు ను సంరక్షించుకోవడానికి ప్రజలంతా భాగస్వాములు కావాలని సామాజిక సేవ తత్పరుడు కిలారి సురేంద్రన్ పిలుపునిచ్చారు. పకృతి ప్రసాదించిన జల వనరులను పరిరక్షించుకొని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. కురిసిన ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టుకొని తద్వారా భూమిలో నీటి శాతం పెంపొందించడానికి ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయి. ప్రతి పౌరుడు వర్షపు నీటి బొట్టును ని ల్వ ఉంచి నీటిని పొదుపుగా వాడుకొని జల వనరులైన వాగులు వంకలు గుంటలు చెరువులు కాలువలను పరిరక్షించుకుంటే అందులో నీటి నిల్వలు పెరిగి చుట్టుపక్కల రైతుల భూముల్లో నీటి శాతం పెరుగుతాయి అన్నది వాస్తవ కథనం. అయితే ప్రస్తుత సమాజం వాటిని విస్మరించి స్వలాభేపేక్షతో యదేచ్ఛగా సహజ వనరులైన నీటి నిల్వలు ఉండే ప్రాంతాలను కబ్జా చేస్తూ ఉండటంతో అవి కనుమరుగైపోతున్నాయి. దీనికి తోడు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు భారీగా పంట పొలాలను కొనుగోలు చేసి వాటి చుట్టుపక్కల ఉంటున్న ప్రభుత్వ భూములను వాగులు వంకలను పూడ్చి వాటిని కనుమరుగు చేసి తమ వెంచర్లో కలుపుకొని భారీగా లాభాలు ఆర్జిస్తూ భావితరాల బవిష్యత్తును విస్మరిస్తుండటం శోచనీయం. కంచే చేను మేస్తే... చందాన వాటిని కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులు కొందరు మామూళ్ల మత్తులో జోగుతూ వారి బాధ్యతలు విస్మరిస్తూ తమ తమ వారసులకు భారీగా ఆస్తులు కూడ పెట్టే పనిలో నిమగ్నమవుతున్నారని ప్రజా ఆగ్రహానికి గురవుతున్నారు. మరోపక్క రాజకీయ నేతల ధన దాహానికి పట్టణం పల్లె ప్రాంతాలనే తేడా లేకుండా నీటి వనరులు నిల్వ ఉండే ప్రాంతాలైన చెరువులు కుంటలు కాలువలు ఎక్కడ కనిపిస్తే అక్కడ పాగా వేసి తమ అధికార బలంతో ప్రభుత్వ అధికారులను లొంగదీసుకుని వాటిని కబళిస్తూ ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారు. అభివృద్ధి పేరుతో రహదారుల నిర్మాణ సమయంలో ఈ అధికారులు ప్రత్యేకించి రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు సహజ సిద్ధ మైన నీటి పారుదల ప్రాంతాలైన కాలువలు చెరువులను మింగేసి రహదారుల నిర్మాణానికి అనుమతి ఇస్తూ రహదారుల పక్కన ఉండే రైతులకు ప్రజానీకానికి తీవ్రమైన నష్టాన్ని మిగిలిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో నీటి నిల్వ కోసం ప్రత్యేకమైన ప్రాణాళికలను రూపొందించి ఇంకుడు గుంటలు, నది పరివాహక ప్రాంతాలలో అండర్ బ్రిడ్జిలు కడుతూ నీటి సామర్థ్యాన్ని పెంచే చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఇలాంటి చర్యలు కనుమరుగవటంతో భావితరాల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగానే మిగిలే అవకాశం ఉంది. దోచుకున్న వాళ్లకు దోచుకున్నంత అన్న చందాన ఒక్క రియల్ వ్యాపారస్తులే కాకుండా రైతులు సైతం వారి పొలం పక్క ఉంటున్న చెరువులు కుంటలు వాగులు వంకలు ఆక్రమిస్తుండం జనాభా పెరిగే కొద్దీ నివాస స్థలాలను కొనుగోలు చేయలేని ప్రజలు సైతం అవగాహన లోపంతో వాటిని ఆక్రమించుకొని ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారు. మండలంలో ఇలా ఆక్రమణలకు గురైన గురవుతున్న నీటి నిల్వల ప్రాంతాలైన వంకలు వాగులు, చెరువులు కుంటలను కాపాడటానికి మన వంతుగా దీనిని ఒక మహా యజ్ఞం లా కార్యక్రమాన్ని ప్రారంభించి అడ్డుకట్ట వేయటానికి పూనుకుందామని కిలారి సురేంద్రన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఏ ఒక్కరి వలన వీలయ్యేది కాదని ప్రజలందరి భాగస్వామ్యంతోనే వీటిని నివారించే అవకాశం ఉన్నందున సస్యశ్యామలంగా ఉండే పంట పొలాలు బీటలు బారి ఎడారిగా మారకముందే ప్రజలు వారి వారి ప్రాంతాలలో ఆక్రమణలకు గురైన గురవుతున్న భూముల సర్వే నంబర్లు, క్లాసిఫికేషన్లు, విస్తీర్ణం ఫోటోలతో సహా ఈ అడ్రస్సుకు కానీ లేదా సెల్ నెంబర్ కు గాని పంపి భావితరాల భవిష్యత్తుకు పునాది వేద్దామంటూ ఆయన పిలుపునిచ్చారు.

## బడుగు బలహీన వర్గాలు శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తి వంగవీటి రంగా

**- శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**- దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, బిజెపి నేత కోలా ఆనంద్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తి పట్టణంలో వంగవీటి మోహన్ రంగ వర్ధంతి సందర్భం గా రంగా విగ్రహాన్ని ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, బలిజ కులస్తులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బియ్యపు మధుసుదన్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, బిజెపి నేత కోలా ఆనంద్ సంయుక్తంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయలసీమలోనే మొట్టమొదటిగా బలిజ సామాజిక వర్గానికి సంబంధించిన వంగవీటి మోహన్ రంగా విగ్రహాన్ని శ్రీకాళహస్తిలో శాసనసభ్యుడుగా నేనుండగా ప్రారంభించడం నాకెంతో సంతోషం గా ఉంది.వంగవీటి మోహన్ రంగా ఒక కులానికి పరిమితం కాకుండా అన్ని కులాలలోనూ అన్ని వర్గాలలోను ఎంతో సహాయ సహకారాలు అందించి 36 సంవత్సరాలు పూర్తవుతున్న ఇప్పటికీ కూడా అందరి గుండెల్లో చిరస్థాయిగా ఉండడం ఆయన చేసిన సేవే కారణం అన్నారు. ప్రజా సేవలు కూడా శ్రీకాళహస్తిలో నా శక్తికి మించి పేద విద్యార్థులకు ఉచితంగా విద్య సౌకర్యం కల్పిస్తూ, అదేవిధంగా వైద్య సహాయాలు అందిస్తూ మరణించిన వారి కుటుంబాలు ప్రతి ఒక్కరికి 10000 రూపాయలు అందిస్తూ,ముస్లిం సోదరుల పెళ్లిళ్లకు అన్ని రకాల కానుకలు అందిస్తూ అభివృద్ధిలో కూడా శ్రీకాళహస్తి నియోజకవర్గం ముందుండే విధంగా శివం టు శివం రోడ్డు ఏర్పాటు చేయడంలోనూ స్వర్ణముఖి నది సుందరకారణను చేయడంలోనూ, గిరిప్రదక్షిణకు పూర్తిగా రోడ్డు మార్గాన్ని కల్పించడంలోనూ, అదే విధంగా నాలుగు మాడవీధుల్లో అండర్ గ్రౌండ్ కేబుల్ చేయడం ద్వారా నాలుగు మడ వీధుల్లో కూడా నాలుగు రకాలుగా నంది సర్పము సాలిపురుగు ఏనుగు ఈ గుర్తులు తెలిపే విధంగా లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేసే విధంగాను హిందూ స్మశాన వాటికను రెండున్నర కోట్లతో అభివృద్ధి చేయడం మరెన్నో సేవా కార్యక్రమాలకు ఇటువంటి మహనీయులు ఏ ఆదర్శం కారణము అన్నారు. చేస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ, బలిజ సామాజిక వర్గం నుంచి నాకు గతంలో కూడా ఓట్లు అనేక విధంగా వచ్చాయి, బలిజ సామాజికఅనుమతి ఇప్పించి ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహణకు ముఖ్య కారకుడైన ఎమ్మెల్యే బియ్యపు రవ్వ కేసరి బియ్యపు మధుసూదన్ కి బలిజ సోదరులందరూ తరపున మరియు వారి కుటుంబాల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. కులాలకు మతాలకు వర్గాలకు వర్ణాలకు అతీతంగా ఎదిగిన నాయకుడు వంగవీటి మోహన్ రంగాని.రంగా ఆశయాలను కాపాడాలని చెప్పి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు ఉప్పు కృష్ణయ్య, పూల కృష్ణమూర్తి, పోలస్వామిస్వర్ణ మూర్తి,కొండు గారి కృష్ణమూర్తి, కండ్రిగ ఉమా,కొండు విజయ్,పసుపులేటి విశ్వనాథం,కలపాటి మోహన్రావు, పగడాల ప్రతాప్, తుమ్మ శివప్రసాద్, సిద్ధులుగారి ప్రసాద్, చింతామణి యానాదయ్య, పర్వతాల బాబు, చిరంజీవులు,పగడాల రాజు,చింతామణి పాండు,ముత్యాల పార్థసారథి, మున్నా, జయ శ్యామ్, శరవణ, ఎత్తి రాజులు, తీగల చిన్న,శ్రీవారి సురేష్, సెన్నీరు కుప్పం శేఖర్, గణేష్, ధర్మయ్య, కంట ఉదయ్ కుమార్, ఆర్ట్ మనీ,సిద్ధులు మురళి, తీగల భాను,గరికపాటి రమేష్,అంజూర వెంకటేష్, కోలా గోవర్ధన, కొట్టే నరేష్, కొట్టే శరవణ,బుజ్జి, అట్ల రమేష్ పసుపులేటి కోదండమ్, గవర్ల కృష్ణయ్య,, కార్తికేయన్, జలగం కిషోర్, గరికపాటి చంద్ర, బాలిశెట్టి మురళి, చక్రాల మురళి, మాధవ ,వల్లంగోపి, కోలా వెంకట్, పత్తి మనీ, గంగా, అంజూరు గిరి,ముత్యాల కృష్ణ, పసుపులేటి మురళి, ఇతర కులాలకు సంబంధించిన నాయకులు గుమ్మడి బాలకృష్ణయ్య, లోకేష్ యాదవ్, వయ్యాల కృష్ణారెడ్డి, నజీర్ భాష, సిరాజ్ భాష, చందమామల కోటయ్యలు పాల్గొన్నారు.